సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 పేజీలు 11

## ఎమ్మెల్యే సమక్షంలో 20 కుటుంబాలు వైసిపిలో చేరిక

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం టాక్సీలా డ్రైవర్లు జయ ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపుగా 20 కుటుంబాలు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన జయప్రకాష్ యాదవ్, కె ఎర్రస్వామి, డి సుల్తాన్, కె మల్లికార్జున, అమ్రేష్, మదన్ మోహన్ రెడ్డి, నారాయణ స్వామి, మోహన్, లేపాక్షి, రాజు, సునీల్, భాస్కర్, రవి, సుధాకర్ రెడ్డి, మురళి, రాకేష్, ఓబుళపతి, కిరణ్ కలరు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకులు మంజునాథ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామాంజనేయులు, వైఎస్సార్‌సిపి పట్టణ అధ్యక్షులు సుంకప్ప, గుంతకల్లు మండలం సచివాలయ కన్వీనర్ గోవింద నాయక్, డ్రైవర్ మస్తాన్ పాల్గొన్నారు.



## సేవ ఉద్దేశంతో మీరు ముందుకు సాగాలి

### – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: సేవా ఉద్దేశంతో మీరు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అరుణ బాబు వాలంటీర్లకు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నాలుగో ఏడాది వాలంటీర్లకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పారదర్శకంగా ఎంపికైన లబ్ధిదారులకు తోడుగా ఉంటూ సహాయకారిగా వ్యవహరిస్తున్నందుకు వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు, కరోనా సమయములో మీసేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో నిరంతరం మీరు పని చేయాలని తెలిపారు. మీ సేవలను జాతీయ మీడియా కూడా ప్రశంసించడం జరిగిందన్నారు. సేవా వజ్ర 30,000 నుంచి రూ. 45,000 వేలకు, సేవా రత్న 20,000 నుంచి 30,000 వేలకు, సేవా మిత్ర 10,000 నుంచి, 15,000

మిగతా 2లో

## కార్యకర్తల విషయంలో నారా భువనేశ్వరి చొరవ అమోఘం..

- కష్టాల్లో ఉన్నవారికి టిడిపి అండగా ఉంటుందని మరోసారి నిరూపించారు
- జిల్లాపై నారా భువనేశ్వరి చూపిన ప్రేమ ఎప్పటికీ మరువలేం
- భువనేశ్వరికి వీడ్కోలు పలికిన సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, మేజర్ న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాల విషయంలో నారా భువనేశ్వరి చూపిన చొరవ వెలకట్టలేమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలో నారా భువనేశ్వరి పర్యటించగా ఆమె వెంట మాజీ మంత్రి పరిటాల సునీత కూడా పాల్గొన్నారు. చివరి రోజు మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, దిన్నెహట్టి గ్రామంలో పార్టీ కార్యకర్త జి.ముత్తప్ప భువనేశ్వరి కుటుంబాన్ని పరామర్శించారు. చంద్ర బాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 16న ముతప్ప గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే వారికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం కూడా చేశారు. అనంతరం భువనేశ్వరి తన పర్యటన ముగించు కుని పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నా రు. ఈ సందర్భంగా జిల్లా తెదేపా నాయ కులతో కలసి పరిటాల సునీత భువనేశ్వరికి వీడ్కోలు పలికారు. మూడు రోజులపాటు జిల్లాలో కార్యకర్తల కోసం పర్యటించడం తమకు ఆనందంగా ఉందని మీరు జిల్లాపై చూపిన చొరవను ఎప్పటికీ మర్చిపోలేము అని ఈ సందర్భంగా పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పటికీఅం డగా ఉంటుందని చెప్పేందుకు భువనేశ్వరి పర్యటన నిదర్శనం అన్నారు. ఇంట్లో కుటుంబ పెద్దలు మరణించి తీవ్ర ఆవేదన తో ఉన్న వారిని పరామర్శించడమే కాకుండా ఆర్థిక సాయం చేయడం ఒక నారా కుటుం బం గొప్పతనాన్ని తెలియజేస్తాం దన్నారు. మరీ ముఖ్యంగా చేనేతల విషయంలో భువనేశ్వరి ఇచ్చిన హామీలు.. వారిలో భరోసా, ఎంతో ధైర్యం నింపిందన్నారు. భువనేశ్వరి పర్యటన పార్టీలో ఒక కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని సునీత అన్నారు.



## అధికార దాహంతో ప్రజలను వంచించడానికి టిడిపి సిద్ధం

- టీడీపీని తిరస్కరించండి – సంక్షేమాన్ని కొనసాగిస్తున్న వైసీపీని ఆశీర్వదించండి
- మహిళా సంఘాల సభ్యులకు చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికలలో లబ్ధి పొందడానికి, తమ అధికార దాహం తీర్చుకొనడానికి మరో సారి ప్రజలను మభ్య పెట్టడానికి పెద్ద ఎత్తున ఎన్నికల హామీలను ఇస్తున్న తెలుగుదేశం పార్టీ గతంలో మూడు దఫాలు ముఖ్య మంత్రిగా ఉన్న సమయం లో చంద్రబాబు నాయు డు ఎందుకు వీటిని చేపట్టలేదని గురు వారం స్థానిక సొసైటీ ఆవరణలో నిర్వహించిన వైయ స్సార్ నాలుగో విడత సంబరాలు కార్యక్ర మంలో ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం కోసం రూపు దిద్దుకున్న పార్టీ వైకాపా అని, అధికార దాహం కోసం ప్రజలను వంచిం చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ప్రస్తుత వైకాపాలలో చేపట్టిన సంక్షేమ పథ కాల వలన రాష్ట్రం దివాలా తీస్తుందని గతంలో ప్రచారం నిర్వ హించిన ప్రతిపక్షాలు ఎన్నికల సమయంలో ప్రజలకు వీటికి అదనంగా సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటిం చడం ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయం లో రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీ, బంగారు నగలపై తీసు కున్న రుణాలు చెల్లిస్తా మని హామీ ఇచ్చి అధికారం పొందిన తెలుగుదేశం పార్టీ నిబంధనల పేరిట రైతులకు అరాకురాగా రుణమాఫీ అందిం చారని, అలాగే డ్వాక్రా మహిళా సంఘాల రుణమాఫీలను

మిగతా 2లో

## ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్ట చర్యలు

### – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. రాప్తాడులోనీ అనంతపురం రూరల్ డీఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లతో ఆయన గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీఎం ఈనెల 18 వ తేదీన రాప్తాడుకు విచ్చేస్తున్న నేపథ్యంలో పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదితర విషయాలపై దిశానిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో అదన పు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్ లక్ష్మినారాయణారెడ్డి(ఏ.ఆర్), డీఎస్పీలు బి.వి శివారెడ్డి, ఎం ఆంథోనప్ప, బి.శ్రీనివాసు లు, సి.ఎం.గంగయ్య, భాస్కర్ రెడ్డి, హేమంత్ కుమార్ (ట్రైనీ డీఎస్పీ), పలువురు సి.ఐలు, ఆర్ఐ లు పాల్గొన్నారు.



## మట్టి బొమ్మల తయారీలో ప్రథమ బహుమతి సాధించిన కిరణ్ కుమార్

శింగనమల మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానం లో జరిగిన నాలుగో సంవత్సరం అనంత బాలోత్సవం కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలు మూలల నుండి స్కూల్ విద్యార్థినివిద్యార్థులు వేల సంఖ్యలో హాజరయ్యారు. అనంత బాలోత్సవం విద్యార్థినీ విద్యార్థులలోదాగి ఉన్న ప్రతిభతో పాటు సృజనాత్మకతను వెలికి తీయడానికి అనంత



బాలచం ఎంతగానో ఉపయోగకారిగా ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లలను పోటీ తత్వం ఏర్పడుతుం దన్నారు. అనంత బారోత్సవం కార్యక్రమంలో శింగనమల మండలం శోదన పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న పేట కిరణ్ కుమార్ అనే విద్యార్థి మట్టి బొమ్మల తయారీలో మొదటి బహుమతి సాధించాడు. కిరణ్ కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి మట్టి బొమ్మల తయారు చేయడంలో ప్రతిభను కనపరుస్తూ ఎంత కష్టమైనా మట్టి బొమ్మను తయారు చేయడం లో సునాయాసంగా తయారు చేస్తూ కష్టపడి చదువుతూ తన స్కూలుకు మంచి పేరు తీసుకు రావడం సంతోషకరదగ్గ విషయమని శోధన పల్లి జెడ్ పి హెచ్ స్కూలు ఉపాధ్యాయులు అభినందించారు. మూడు రోజుల ముందు చిత్రలేఖనంలో కూడా ప్రథమ బహుమతి సాధించడం సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## బీసీవై పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన నారాయణస్వామి

తాడిపత్రి మేజర్ న్యూస్: నార్పల మండల కేంద్రంలో ఆర్. టి. సి బస్టాండ్ సర్కిల్ నందు బీ.సీ. వై పార్టీ క్యాలెండరు ను శింగనమల బీ.సీ.వై పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి మీసాల నారాయణ స్వామి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగనమల ఎమ్మెల్యేలుగా మంత్రులు గా పనిచేసినప్పటికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఈసారి రాబోయే ఎన్నికల్లో



బోడె రామచంద్ర యాదవ్ బిసివై పార్టీ చెరకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సింగనమల ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాము అని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో లక్ష్మి నారాయణ రెడ్డి,మనోహర్ నాయుడు, రంగడు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించండి

### -ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడి పత్రి పట్టణలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గురువారం బండ మసీదు నుండి బస్టాండ్ సర్కిల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమగ్ర సంక్షేమమే ధేయంగా, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, ప్రజలు



వాస్తవాన్ని గ్రహించి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరొక్కసారి వైఎస్ఆర్సిపి కి అండగా నిలిచి, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలను కోరారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలిరండి

లేపాక్షి మేజర్ న్యూస్ : - మండల కేంద్రమైన లేపాక్షి లో గురువారం నాడు నిర్వహించిన సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు రాప్తాడు లో ఈనెల 18న జరిగే సిద్ధం మహాసభకు తరలిరావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వేణు రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డిలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం మధ్యాహ్నం మండల కాంప్లెక్స్ సాధనలో వైకాపా నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల రాప్తాడు18న సిద్ధం మహాసభకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నారు. లేపాక్షి మండలానికి 34 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచ్లు ,ఎంపీటీసీలు ,వార్డు సభ్యులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సేవ ఉద్దేశంతో మీరు ముందుకు సాగాలి

**మొదటి పేజీ తరువాయి**

వేలకు పెంచడం జరిగిందన్నారు. సంవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వాలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు, అవినీతికి తావులేకపోవడం, సచ్చీలత, ఇంటింటి సర్వే హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నామని తెలియజేయడం, యాప్ వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పెన్షన్ / రైస్ / ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం, ప్రజలకు అన్ని రకాలుగా సహాయం అందించడం తదితర అంశాల్లో పనితీరు ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. 'సేవా వజ్ర' కు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ. 45,000 నగదు బహుమతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, నియోజకవర్గంలోని 5 మంది వాలంటీర్లకు సేవా వజ్ర అవార్డులు, మండల, మున్సిపాలిటీల్లో 5 సేవా రత్న అవార్డులు, సేవా మిత్ర అవార్డుతో పాటు మిగిలిన వాలంటీర్లకు రూ.15 వేలు అందజేయనున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 9,343 మంది వాలంటీర్లను సన్మాన కార్యక్రమానికి ఎంపిక చేశారు, తద్వారా సేవా వజ్ర 31 మందికి రూ.45,000 చొప్పున రూ.13,95,000, సేవారత్న 187 మందికి రూ.30,000 చొప్పున మొత్తం రూ. రూ.56,10,000 మరియు సేవా మిత్ర కింద 9125 మంది రూ. 13,68,75000/ మొత్తానికి 15,000. మరో 10 రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో వాలంటీర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# అధికార దాహంతో ప్రజలను వంచించడానికి టిడిపి సిద్ధం

**మొదటి పేజీ తరువాయి**

పూర్తి చేయక ఒక్కో సంఘా నికి లక్ష రూపాయల మేర రుణమాఫీ చేశార న్నారు. బంగారు నగ లపై తీసుకున్న రుణా ల విషయమే మరిచార న్నారు. ఎన్నికల సమయంలో మహిళ లను మభ్యపరచడానికి పసుపు, కుంకుమ పేరిట పది వేల రూపాయలు అందించి మోసగించా రన్నారు. వైకాపా పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల నాటికి ఉన్న మహిళా సంఘాల రుణాలను పూర్తిగా నాలుగు విడతలుగా మాఫీ చేశామన్నారు, తాము సున్నా వడ్డీ పథకానికి అందించిన సొమ్ము స్థాయిలో సైతం మహిళలకు ఇవ్వలేదన్నారు. మండలంలోని సుమా రు 1300 మహిళా సంఘాలకు నాలుగు విడతలుగా 40 కోట్ల రూపాయలను చెల్లిం చామన్నారు. తద్వారా మహిళా సంఘాలు ఇచ్చిన హామీ మేరకు వారి బకాయిలు చెల్లించడం జరిగింద న్నారు. గత ప్రభుత్వం లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామాలలో అధికార పార్టీకి చెందిన నలుగు రికి మాత్రమే అండగా తమ ప్రభుత్వంలో 95 మంది మందికి నేరుగా వారి ఖాతాలో జమ చేశామన్నారు. వైకాపా లనలో రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలకు సుమారు 3 లక్షల కోట్లు నేరుగా అందించామన్నారు.ఎన్నికల సమయంలో నేడు ఇస్తామంటున్న సంక్షే మ పథకాలు చంద్ర బాబు తన 14 సంవ త్సరాల పదవీకాలంలో ఎందుకు ఇవ్వలే దన్నారు. ప్రజా సంక్షే మం కోసం వైకాపా ప్రభుత్వం 124 సార్లు బట్టలు నొక్కగా వైకా పా కోసం ప్రజలు రెండుసార్లు ఈవీఎం లలో బటన్ నొక్కాలని కోరారు. సచివాలయం లో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు కాదా అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయలేదని ప్రతిపక్షాలు ఆరోపి స్తున్నాయని సచివాల యాలలో రెండున్నర లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యో గాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రూప్ వన్ పోస్టు, డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు అందిస్తు న్నామన్నారు. తాను అధికారంలో ఉన్నా లేకున్నా అండగా నిలుస్తున్న ముదిగుబ్బ మండల అభివృద్ధికి తన సాయి శక్తుల కృషి చేస్తానన్నారు, మండల రైతాంగం కోసం సుమా రు 700 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జిల్లాల మండే రిజర్వాయర్ నిర్మాణం కారణంగా 27 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది అన్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాలు, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపాకు మద్దతుగా నిలవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి తోనే సంక్షేమం సాధ్యమ న్నారు. అనంతరం నాలుగో విడత మంజూరైన నిధుల నమూనా చెక్కును మహిళా సంఘాలకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివినారాయణరెడ్డి, ఇందుకూరు నారాయణరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి చెందారాయుడు, సచివాలయాల కార్య దర్శి భాస్కర్, మండల ఉపాధ్యక్షులు వరలక్ష్మీ వెంకటేశ్వర రెడ్డి, వెంక టరెడ్డి, ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి, ఏపిఎం హేమలత, పద్మావతి, కృష్ణారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, మలక వేముల సర్పంచ్ వెంకటర మణ, దొరిగల్లు చంద్ర, అంజి, వివిధ పంచా యతీల సర్పంచులు, ఎంపీటీసీలు వైకాపా నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 17న రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్ర రాక

**అంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

ఈనెల 17న,జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్ర అనంతపురంనకు వస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక నగర అధ్యక్షుడు రామిరెడ్డి,మ్యాజిక్ షో జిల్లా కన్వీనర్ ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను గురువారం కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకరయ్య చేతుల మీదుగా గురువారం విడుదల చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రజలలో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించే కృషిలో భాగంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్రను నిర్వహిస్తున్నదిని,ఈనెల 5న,శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభమైన ఈ కళాయాత్ర మన రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పర్యటిస్తూ,కళాప్రదర్శనలు ఇస్తూ దాదాపు 2వేల కిలోమీటర్లు పైగా ప్రయాణించి 17న, అనంతపురం నగరానికి వస్తున్నట్లు వారు తెలియజేశారు.ఆరోజు నగరంలోని స్థానిక కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2:30 గంకు కళా ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా,ఎస్కే యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.ఎం.వి.లక్ష్మయ్య ఇండియన్ మెడికల్



అసోసియేషన్(ఐఎంఎ)జిల్లా కార్యదర్శి డాక్టర్.అభిషేక్ రెడ్డి, ప్రధాన వక్తలుగా.మాజీ ఎమ్మెల్సీ,జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ రాష్ట్రస్థాయి కళాయాత్ర కన్వీనర్ త్రిమూర్తులు పాల్గొం టున్నారని కార్యక్రమం విజయవంతం కోసం విద్యార్థులు,అద్యాపకులు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీరంగయ్య,ఐక్యూస్ కో-ఆర్డినేటర్ పర్వీన్,కామర్స్ అధ్యాపకులు ఆదినారాయణ, ఎం.ధనలక్ష్మి, జెవివి నగరనాయకులు సాకె లక్ష్మీనారాయణ,నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఆర్డిటి కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన టిడ్కోఇళ్లను గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పేదలకూ సొంతింటి కలను నిజంచేయాలని వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సుమారు 122 కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో ఇళ్లను మొదటి విడతగా 1084 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే మిగతా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామ న్నారు. అనంతరం 1.21 కోట్ల వ్యయంతో జగనన్న మార్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, మెప్మా పీడీ విజయలక్ష్మి, జెడ్పిటిసి రవణమ్మ, మున్సిపల్ కమిష



నర్ గుర్రం రవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికే వైయస్సార్ ఆసరా

**-అనంతపురం ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పిడి రంగయ్య**
**-అనంతపురం పార్లమెంట్ వైయస్సార్సీపి అభ్యర్థి శంకర్ నారాయణ**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్** : కళ్యాణదుర్గం పట్టణంలో గురువారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణ నందు వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త పిడి రంగయ్య, శంకర్ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని అన్నారు. నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా 722 మహిళా సంఘాలకు గాను 4.36.91వేలు చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించాలని మహిళా సంఘ సభ్యురాళ్లకు సూచించారు. ప్రభుత్వం మంచి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు కేవలం జగన్ను గద్దించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. జగన్ సీఎం అయ్యాక పేదలు బడుగు



బలహీన వర్గాల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. అదే తెలుగుదేశం పార్టీ పాలనకు వైసిపి పాలనకు మధ్య తేడాను గమనించి మరోసారి వైయస్ జగన్ ను ముఖ్యమంత్రి చేసుకుందామని స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రాధా రాణి, ఏపీఎంలు మున్సిపల్ చైర్మన్ రాజకుమార్, జడ్పీటీసీ బొమ్మయ్య, ఎంపీపీ మారుతమ్మ, వైస్ చైర్మన్ పని వైసిపి జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, జె సి ఎస్ కన్వీనర్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు సీసీలు, ఆనిమేటర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీఉపాధ్యక్షుడిగా సివి రంగారెడ్డి

**గుత్తి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ జిల్లా కమిటీ నియమకాలు జరిగినట్లు గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో గుత్తికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సివీ రంగారెడ్డిని జిల్లా ఉపాద్యాక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా సివీ రంగారెడ్డి మాట్లాడుతూ వైసీపీ జిల్లా ఉపాద్యాక్షులుగా నియమించేందుకు సహకరించిన గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డికి జిల్లా ఆధ్యక్షులు పైలా నరశింహయ్య, గుత్తి ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న – సివి రంగారెడ్డి : వైసీపీ జిల్లా ఉపాద్యాక్షులుగా నియమంతులైన వైసీపీ సీనియర్ నాయకుడు సి.వీ రంగారెడ్డి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి కి గుత్తి పట్టణంలో



గురువారం శాలవ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు క్రషర్, మదుసూధన్ రెడ్డి, శ్రీనివాస్ యాధవ్, కౌన్సిలర్ ఫరూక్, హరి, జిరాక్స్ సుబ్బారెడ్డి, వరధరాజులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాతిదూలాల లాగుడు పోటీలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో గురువారం నిర్వహించిన రాతిదూలాల లాగుడు పోటీలు ఘనంగా జరిగింది. ఇందులో ప్రథమ బహుమతి ముప్పై వేలు తోపుదుర్తి చెన్నప్ప, ద్వితీయ బహుమతి ఇరవైవేలు గంగవరం గురుయాదవ్ వృషభలు, తృతీయ బహుమతి పదహేనువేలు గార్లదిన్నె పరమేష్, నాలుగవ బహుమతి రాప్తాడు కొండా బుక్కచెర్ల వృషభలు బహుమతులు గెలుచుకున్నాయి. విజేతలకు గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి ఆలయ ధర్మకర్త చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఇందులో తృతీయస్థానం బహుమతి పొందిన వృషభలకు ఏపీటీఎఫ్ మండల శాఖ తరుపున పదిహేను వేలు బహుమతి అందించినట్లు ఏపీటీఎఫ్ నాయకులు బొమ్మయ్య, బిసి తిమ్మప్ప మంజునాథ్, రామకృష్ణలు తెలిపారు.



## ఈదురు గాలులకు నేలకొరిగిన బీర పంట

**-ఐదు లక్షలు పంట నష్టం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి, రైతు శ్రీనివాసరెడ్డి**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి లక్షలాది రూపాయలు వెచ్చించి బీరు పంటూ సాగు చేస్తే కోతకు వచ్చే సమయంలో బుధవారం రాత్రి వీచున ఈదురు గాలులకు బీర కట్ట పందిర్లు దాదాపు రెండు ఎకరాలు పైగా బీర పంట నేలకూరగాయి. ఈ సంఘటన మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన రైతు బి శ్రీనివాసరెడ్డి తోటలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి బీరు పంట సాగు చేస్తే కోత దశకు వచ్చే సమయంలో బుధవారం రాత్రి విసిన ఈదురు గాలులకు దాదాపు రెండు ఎకరాలు పైగా బీర పంట నేలకొరవడంతో దాదాపు రూ.5లక్షల పంట నష్టం వాటిలిందని రైతు వాపోయారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపోయిన రైతు బి. శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విన్నవించుకున్నారు.



## ఉత్తమ డ్రైవర్ల అవార్డుకు ఎంపికైన ఉరవకొండ డిపో డ్రైవర్లు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ నుంచి ఉరవకొండ డిపోకు చెందిన బిఎల్ నారాయణ, శివప్రసాద్, గంగన్న ఉత్తమ డ్రైవర్ల అవార్డుకు ఎంపికయ్యారు. రెండు రోజుల క్రితం బుధవారం అనంతపురం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో జిల్లా అదనపు ఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్టీవో సురేష్ నాయుడు, జిల్లా ప్రజా రవాణా అధికారి సుమంత్ ఆర్. ఆదోని చేతులు మీదుగా అవార్డు అందుకున్నట్లు వారు తెలిపారు. గురువారం ఉత్తమ అవార్డు అందుకున్న బి.ఎల్ నారాయణ మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవార్డు ఎంపిక జరిగినట్లు తెలిపారు. తోటి డ్రైవర్లు, ఆర్టీసీ సిబ్బంది ఉత్తమ అవార్డు అందుకున్న డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నాబార్డ్ సౌజన్యంతో స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు బెలుగుప్ప మండలం ఎన్ గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ నందు ఉన్న స్కీమ్స్ గురించి గుండ్లపల్లి గ్రామ ప్రజలకు ఎంవీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళా జాతర సభ్యులు రాఘవేంద్ర, మహేష్, అశోక్ కళాకారులచే మ్యాజిక్ షో ద్వారా, పాటల ద్వారా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నాగసుబ్రమణ్యం, బ్యాంక్ సిబ్బంది పి విశ్వనాథ్, కె ఎర్రి స్వామి, క్యాషియర్ ఏఎన్ మధు నాయక్ తదితరులు హాజరయ్యారు.



## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

**-ఐఎఫ్‌సిఓ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఐఎఫ్‌సిఓ ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్‌లో గుంతకల్లు మండల కేంద్రంలోని పకీరప్ప కాలనీ, మోదీనాబాద్, బెంచ్ కొట్టాల, మిలిటరీ కాలనీల్లో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనంతపురం జిల్లా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ వన్నూరుస్వామి మాట్లాడుతూ ఐఎఫ్‌సిఓ సంస్థ. మహిళలు స్వయం అభివృద్ధి చెందడానికి వారికీ ఆర్థికంగా సహకరిస్తూ జీవనోపాధి కి వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ మరియు పరిశ్రమ స్థాపన కు సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు అడ్మిన్ మేనేజర్ శ్యామ్, రీజనల్ మేనేజర్ హుస్సేన్ వలి, సిపిఓలు లు సుంకన్న మరియు జయన్న, డివిజనల్ మేనేజర్ రామదాసు, డీలర్ లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ, మండల ఎగ్జిక్యూటివ్ లు వేణుగోపాల్, ఓబులేషు, వెంకటేశు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన యువత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు పార్టీ తీర్థం పుచ్చుకున్న చాబాల నరేంద్ర తెలిపారు. చాబాల నరేంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని చాబాల, హెూతూరు, ప్యాపిలి గ్రామాలకు చెందిన 70మంది యువకులు గురువారం పట్టణ పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ లోకి చేరగా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతం కుమార్ పార్టీ కండువాతో వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన తెదేపా ఉమ్మడి అభ్యర్థి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. వజ్రకరూర్, ఉరవకొండ మండల అధ్యక్షులు కేశవ, చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజేష్, హరి శంకర్ నాయక్, సూర్య నాయక్, మణికుమార్, సోము, వంశీ, మనోహర్, భీమేష్, మహేష్, హారున్, రాజేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీలో చేరిన డాక్టర్ నీలకంఠరెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండలం సొల్లాపురం గ్రామానికి చెందిన డాక్టర్ నీలకంఠారెడ్డి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు పసుపు కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. మేధావుల చేరిక వల్ల పార్టీకి ప్రజల్లో సానుకూలత పెరుగుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు అని అన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామని నీలకంఠారెడ్డితో అన్నారు. మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం ఆయన్ను చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి టిడిపిలో చేర్పించారు. ఆయన వెంట వాల్మీకి, బోయ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు కూడా ఉన్నారు.



## సేవా కార్యక్రమాలలో ఇన్ఫినిటి ఛారిటబుల్ ట్రస్ట్

**శెట్టూరు/బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే గొల్ల నరసింహులు, లలితమ్మ దంపతులకు 4సంవత్సరాల బాలుడు రామ్మూర్తికి మూడేళ్లుగా బ్రెయిన్ సంబంధిత వ్యాధి సోకి క్రమంగా మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కావడంతో అచేతన స్థితిలో ఉన్నాడు. కనీసం తన ఆహారం కూడా తాను తీసుకోలేడు. ఆ బాలుడికి ఆహారం నోటి ద్వారా కాకుండా పొట్టలో నేరుగా ఒక ట్యూబ్ అమర్చి దానిద్వారా అందిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పేరు మోసిన ఆసుపత్రుల్లో వైద్యం చేయిస్తున్నారు. ప్రస్తుతం వైద్యానికి సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతుండగా గ్రామస్తుల ద్వారా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్ రూ.15,000ల చెక్ మరియు రూ.8,000ల కిరాణా సరుకులను ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ములకలేడు సాయినాథ్, లోకేష్, మహేష్, సాయి, బ్రహ్మసముద్రం తిప్పేస్వామి పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మలక వేమల క్రాస్ సమీపానగల పెనగల గేటు వద్ద గంగావత్ రమేష్ నాయక్ కుటుం బ సభ్యుల ఆధ్వ ర్యంలో నూతనంగా శ్రీ అక్కదేవతల నూతన దేవాలయంలో అమ్మ వార్ల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని గురువా రం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయం లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్ర మంలో రంజిత్ కుమార్ రెడ్డి, సానే ప్రభాకర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.



## సమీక్ష సమావేశం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ భవనంలో హెచ్ఎంఐఎస్ నోడల్ అధికారుల సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నిర్వహించే అన్ని ఆరోగ్య కార్యక్రమాల వివరాలు సకాలంలో పొందు పరచాలని సూచించారు ముఖ్యంగా ఓపి సేవలు లేబరేటరీ పరీక్షలు బాలింత సేవలు వ్యాధి నిరోధక టీకాల సేవలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, ఇతర అన్ని ఆరోగ్య కార్యక్రమాల సేవలను సంబంధిత పోర్టల్ నందు పొందుపరచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్ గారు మాట్లాడుతూ మార్చి మూడవ తేదీన మొదలయ్యే పల్స్ పోలియో టీకా చుక్కల కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. మొదటి రోజు మార్చి మూడవ తేదీ పల్స్ పోలియో బూతు నందు మిగిలిన నాలుగు, ఐదు తారీకు నందు పోలియో చుక్కలు పొందని పిల్లలకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి విధిగా పోలియో చుక్కలు అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, డిప్యూటీ గౌడ్, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.




## విద్యాశాఖ ఆర్జెడికి అపూస్మ నాయకుల సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షల పై నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎం ఈ వోలు, ప్రధానోపాధ్యా యుల సమావేశానికి హాజరైన విద్యాశాఖ ఆర్జెడి రాఘవరెడ్డినీ అపుస్మ జిల్లా నాయకు లు మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగు చ్చాలు అందజేసి శాలువా కప్పి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అపుస్మ జిల్లా అనంతరం జిల్లా అపుస్మ జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి , జనరల్ సెక్రెటరీ చంద్ర , ట్రెజరర్ ఇక్బాల్ , రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి , రఘునాథ రావు, సూర్యనా రాయణ రెడ్డి, నారాయణరెడ్డి శశి భూషణ్, అన్వర్, జలీల్, రామచంద్రారెడ్డి కొండారెడ్డి పాల్గొన్నారు.



## కోడిపందాల రాయుళ్లు అరెస్ట్

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ యం. చంద్ర శేఖర్ కు రాబడిన సమాచారం మేరకు శింగనమల మండలం, నిదనవాడ గ్రామ శివర్లో వెళ్లి అక్కడ కోడి పందెం ఆడుతున్న మొత్తం ఏడు మంది వ్యక్తులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి .7047 రూపాయలు నగదు, ఒక ఇన్నోవా కారు కోడి పుంజు 7 మొబైలు ఫోన్లు, 3 కత్తులు స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పర్చినట్లు సింగనమల ఎస్ ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కోడిపందాలు ఆటగాళ్లను పట్టివేతలో కానిస్టేబుల్ ఖాదర్ ,రాజశేఖర ,భాష తదితరులు పాల్గొన్నారు.



## విస్తృత స్థాయి సమావేశం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండలకేంద్రము లోని స్థానిక గీతామందిరం యందు కన్వీనర్ బట్టి హైదర్ వలి ఆధ్వ ర్యంలో వైసిపి కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతి థులుగా ఇంచార్జి మగ్బూల్ అహ్మద్ విచ్చేశారు .ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 న జరుగు సిద్దం కార్యక్రమం విజయ వంతం కు ప్రతి ఒక్క రూ కృషి చేయా లని.
, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసిజగనన్న ను మరో సారీ ఆశీర్వదించాలని కోరారు. నియోజక వర్గ నాయకులు వజ్రభా స్కర్ రెడ్డి, బత్తల వెంకటరమణ, లింగాల లోకేశ్వర్ రెడ్డి, వేముల ఫయాజ్, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథ రామయ్య నాయుడు, యస్ మొలకలపల్లి సింగల్ విండోప్రెసిడెంట్ బొమ్మిరెడ్డి హరి, సుధాకర్ రెడ్డి, సర్పంచులు యూసుఫ్, విష్ణు, హైటెక్ రమణ, సమివుల్లా, కల్లిపల్లి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు జబివుల్లా ఖాన్, కరీంఖాన్,శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, అల్లా పల్లి రామాంజి, పోలీస్ చిన్నరెడ్డిప్ప, ఖాసిం, తదీతరులు పాల్గొన్నారు.



# చౌదరి.. నోరు అదుపులో పెట్టుకో..

- నీ అనుచిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం
- అర్బన్ టీడీపీ టికెట్ ఎవరికీ ప్రకటించలేదు...
- నీ ప్రవర్తన వల్లే పార్టీకి నేడు ఈ దుస్థితి..
- టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కే.మునిరత్నం





**అనంతపురం మేజర్ న్యూస్:** టిడిపి సీనియర్ నాయకులు, సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కే. మునిరత్నం, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ప్రవర్తనపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం అర్బన్ లో ఎంతో బలమైన టిడిపి పార్టీ 2019లో ఓటమి చెందిందంటే అందుకు ముమ్మాటికి వైకుంఠమే కారణమన్నారు. అనంతపురం నగరపాలక సంస్థలో 50 డివిజన్లు ఉంటే ఒక్క డివిజన్ కూడా టిడిపి గెలవక పోవడా నికి కారణం నీవు కాదా అని ప్రశ్నించారు. అనంతపురం అర్బన్ టిడిపి పార్టీలో ఎంతో బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, కేవలం నీ ప్రవర్తన, నోటి దూల వల్లే వారిలో కొంతమంది వైసిపి గుటికి చేరు కోగా, మిగిలిన వారు అర్బన్ లో నీ ఇంచార్జ్ వ్యవహారాలు నచ్చక పార్టీకి దూరంగా ఉన్నారని అన్నారు. టౌన్ బ్యాంక్ ఎన్నికలు ఏకగ్రీవం కావాల్సి ఉండగా నీ తరపున తెలుగుదేశం పార్టీలో రెబల్ ను బరిలో నిలిపి ఎన్నికలు జరిగేలా చేసింది నీవు కాదా, దీనికి తోడు ఆ టౌన్ బ్యాంకుకు అభిమానంతో శ్రీకృష్ణదేవరాయల పేరు పెడితే ఓర్వలేక వివాదాస్పదం చేసి బలిజ కులస్తులను పార్టీకి దూరం చేసింది నీవు కాదా, మర్చిపోయావా సొంత పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తల పైన కేసులు పెట్టించిన చరిత్ర నీది. తెలుగుదేశం పార్టీ అర్బన్ టికెట్ ఎవరికి కేటాయించలేదన్న విషయం తెలుసుకొని కూడా నేటికి టికెట్ నాదే అని ప్రచారం చేసుకోవడం ఏ మాత్రం సబబు కాదన్నారు. టికెట్ కేటాయింపు తెదేపా అధిష్టానం పెద్ద లు చూసుకుంటారని, ఇది మరచి పొత్తులో భాగంగా జనసేనకి కేటాయిస్తే పవన్ పోటీ చేస్తే పవన్ కు మద్దతుగా తన టికెట్ త్యాగం చేసుకుంటానని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నా రు. దీని బట్టి చూస్తే అనంతపురం అర్బన్ లో ఆయనకు తప్ప ఎవరికి కేటాయిం చిన తన మద్దతు లేదని, మళ్లీ గతంలో మాదిరి గానే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తాను అన్న సంకేతాలను చౌదరి స్పష్టంగా అధిష్టానానికి పంపుతున్నారని తెలిసిపోయిం ది అన్నారు. ప్రజలు కూడా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని నమ్మే పరిస్థితిలో లేరని, చౌదరికే టికెట్ రావాలని వైసీపీ వారు కోరుకోవడం బట్టి చూస్తే చౌదరి ఎంత బలహీనపడ్డాడో తెలిసిపోతుంది అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున అర్బన్ నుండి తాము కూడా టికెట్ ఆశిస్తున్నామని, ఆర్థిక విద్య పరంగా కూడా చౌదరి కంటే తామే బలంగా ఉన్నామని , బలిజ కులస్తులంతా తమకు మద్దతుగా ఉన్నారని అవకాశం ఇస్తే మంచి మెజారిటీతో అర్బన్ లో గెలిచి తీరుతామని స్పష్టంగా తెలియజేశారు సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, టిడిపి నాయకులు డాక్టర్ కే. మునిరత్నం. గురువారం స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడిన మాటలు ఇవి. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అభివృద్ధి చేశాను అభివృద్ధి చేశానని సొంత డబ్బా కొట్టుకుంటున్నారు గాని వాస్తవానికి టిడిపి జెండా అవకాశమిస్తే చేశారన్న విషయాన్ని దాచుతున్నారని గుర్తు చేశారు. ఆయన సొంత నిధులతో చేసింది ఏమీ లేదని, రానున్న ఎన్నికల్లో బలిజ కులస్తులకు అవకా శం ఇస్తామన్న తెదేపా అధిష్టానం మాటకు కట్టుబడే తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ముకుళిత హస్తాలతో కోరుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, బలిజ కులస్తు లు పాల్గొని జై తెలుగుదేశం, జై చంద్రబాబు, జై నారా లోకేష్ అంటూ ఆ ప్రదేశం హోరెత్తెల నినాదాలు చేశారు.

## ఖాజానగర్‌లో తీవ్ర తాగునీటి ఎద్దడి

- ట్యాంకర్ల ద్వారా తాగునీటిని పంపిన జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత నగరంలో తాగునీటి ఎద్దడి చోటుచేసుకుంది. మరికొన్ని కాలనీలో సమస్య మరింత తీవ్రంగా మారింది. దీంతో రక్షిత మంచినీటి కోసం ఖాజా నగర్ ప్రజలు గుక్కెడు నీటి కోసం అధికారులకు విన్నవిం చిన ఫలితం లేకుండా పోయింది. దీంతో గురువారం అనంత పురం జిల్లా జనసేన అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజక వర్గం ఇన్చార్జ్ టిసి వరుణ్ ను ఫోన్ ద్వారా సంప్రదించారు. వెంటనే స్పందించిన వరుణ్ ఖాజా నగర్ కు రెండు రక్షిత మం చినీటి ట్యాంకులను పంపించారు. తమ సమస్యను విన్న వెంటనే స్పందించిన వరుణ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, ఉమ్మడి అనంతపురము జిల్లా కోఆర్డినేటర్ ఏవి.చలపతి, జిల్లా కార్యద ర్శులు రాపా ధనుంజయ్, సిద్దు, జయమ్మ, అవుకు విజయ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, సంపత్, ఆకుల అశోక్ , నాయకులు విజయ రాయల్, నౌషాద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మాసుమా బీబీ గంధం - ఉరుసు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :
అనంతపురం పాత ఊరు లోనీ స్వర్ణకారుల వీధిలో వెలసియున్న సయ్యదా మాసుమా బీబీ సయ్యదా సారాన్ బీ బీ దైవ స్వరూపుల గంధము - ఉరుసు ఉత్సవ వేడుకలు గురువారం ఒకే రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవ వేడుకలు జరిగాయి. సద్గురులు ఆదోని కి చెందిన హజరత్ సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రిస్వామి తనయులు సద్గురు హజరత్ సయ్యద్ లతీఫ్ అహ్మద్ ఖాద్రీ మరియు బనగానపల్లె కు చెందిన హజరత్ సయ్యద్ షా అహమ్మద్ బాషా ఖాద్రి స్వామి వారి తనయులు డా. హజ రత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని దర్గాలో ప్రత్యేక దైవ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలోని దైవ స్వరూపుల సమాధిపై చాదర్ లు గంధం పన్నీరు వంటివి సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ఫకీర్ల విన్యాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, దరూద్ షరీఫ్ ,నాతే షరీఫ్ ,ఆధ్యాత్మిక చింతన మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లిం సోదరులు సమైక్యంగా ఈ దైవకార్యంలో పాల్గొన్నారు. అంతేకాక దర్గా వద్ద ఎంతో నేత్రానందంగా విద్యుత్ దీపాలు, పూల డెకరేషన్ల అలంకరణ, మేళ తాళాలు ఆకర్షణీయంగా వున్నాయి. ఈ కార్య క్రమం లో ఉత్సవ నిర్వాహకులు మాబు, జావేద్, లతీఫ్, ముజవర్ జీలన్, మన్ను, ఆసిఫ్, పద్మాకర్ ,రాజు , 12వ డివిజన్ కార్పొరేటర్ బాబా ముస్లిం జమాత్ పెద్దలు, వివిధ మసీదు మదరసాలకు చెందిన విద్యార్థులు, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కండక్టర్ సేవలు అందరికీ ఆదర్శం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఆర్టీసీ డిపో కండ క్టర్ పని చేయుచున్న తోట శ్రీధర్ తన జీతం లో 10 శాతం వరకు ప్రతినెల పొదుపు చేసు కుని ప్రతి సంవత్స రము తాను చదు వుకున్న చిత్తూరు జిల్లా మొలకలచెరువు లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000లు చొప్పున ఆర్థిక సహాయం ఇస్తూ, వారి పుస్తకాల కొనుగోలు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాడు. ఇదే తరహాలో గురువారం తోట శ్రీధర్ తాను చది విన ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు 20 మందికి ఒక్కొక్కరికి రూ.1000 రూపా యలు చొప్పున ఆర్థిక సహాయం అందించ డమే కాకుండా స్కూ లుకు రూ.20 వేలు విలువైన ప్రింటర్ను కూడా అందజేశారు. తద్వారా పిల్లలకు పరీ క్షా పత్రాలను ప్రింటర్ ద్వారా ఇవ్వవచ్చునని ఉద్దేశంతో ఇవ్వడం జరిగింది. తన జీతం లో ప్రతి ఏటా పేద విద్యార్థులు ఉన్నతికై కేటాయిస్తు.. వారి అభివృద్ధికి శ్రమిస్తున్న శ్రీధర్ సేవలు ఎందరికో ఆదర్శమని కదిరి డిపో అసిస్టెంట్ డిపో మేనేజ ర్ హరి మోహన్ కొని యాడారు. శ్రీధర్ మాట్లాడుతూ పేద పిల్లలకే కాకుండా ఆర్థి కంగా ఇబ్బంది పడు తున్న వారికి, తాను ఆర్థిక సాయం చేస్తుం టానని తన తల్లిదం డ్రుల జ్ఞాపకార్థము ఈ సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు. కదిరి డిపో నందు కలియుగ కర్ణ డుగా పేరుందిన శ్రీధర్ చేసేది చిన్న ఉద్యోగ మైనా సేవలలో అగ్రగ ణ్యుడని హరిమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొలకల చెరువు ప్రాథమిక ఉన్న త పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు,పిల్లల ,తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సేవా వజ్ర పురస్కారం అందుకున్న వాలంటీర్



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శేషయ్య గారిపల్లి తండా పంచాయతీ చెందిన గ్రామ వాలంటీర్ మోహన్ నాయక్‌కు ప్రభుత్వ వాలంటీర్లకు ప్రకటించిన సేవ పురస్కారాల్లో భాగం గా కొండకమర్ల సచి వాలయం-2 గ్రామ వాలంటీర్ మోహన్ నాయక్ సేవా వజ్ర పురస్కారం దక్కింది. ఇందుకు గాను గురు వారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా సేవా వజ్ర ను ప్రధానం చేశారు. అదేవిధంగా 45 వేల రూపాయలు బహుమతిగా అందించారు. ప్రభుత్వం ఇటీ వల గ్రామ వాలంటీర్లకు వారు చేసిన సేవలను గుర్తించి వారికి మూడు రకాలుగా పురస్కారా లు ప్రకటించింది. మండలంలో 6మంది గ్రామ వాలంటీర్లు సేవారత్న, సేవా వజ్ర పుర స్కారాలకు వాలంటీర్లు ఎంపిక య్యారు

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆత్మకూరు మండలం సనప హైస్కూల్ లో10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, అనంతపురము నగర వాసి తిరుపతయ్య పరీక్షల ప్యాడ్స్, పెన్నులు గురువారం పంపిణీ చేశారు. సత్య సాయి సంస్థ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, కవి, సంఘ సేవకుడు విశ్రాంత ప్రధానోపాధ్యా యుడు వై సూర్యనారాయణ రెడ్డి, రైతు సంగ నాయకుడు శ్రీని వాస రెడ్డి, 10తరగతి విద్యార్థులకు మానవతా విలువలు, పబ్లిక్ పరీక్షలు సులభంగా ఎలా రాయాలి , తల్లి తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి ప్రదనోపద్యా యురాలు అనూరాధ, ఎన్ రమణా రెడ్డి, ప్రభాకర్, లలిత,రవి,రామమోహన్, నాగరాజు తడితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రత్నగిరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం..



**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలంలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆద్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరి లో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మరథోత్సవం గురువారం వైభవం గా జరిగింది. స్వామి వార్ల మూలవిరాట్ కు అర్చకులు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని విశేష పూజలు, మహా మంగళారతి చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానకార్యక్రమం నిర్వహించారు.



# వైభవంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్ : బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా గిరిపుత్రులు నేత్రానంద పర్వంగా నిర్వహించారు. గురువారం మడకశిర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో గల బంజారాలు సంత్ సేవాలాల్ చిత్రపటాన్ని వెండి రథంలో ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రధాన రహదారులు గుండ మెట్టబండ ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఊరేగింపు చేసి అక్కడ సంత్ సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద నాయక్ వెంకటేష్ నాయక్ ఆనంద్ నాయక్ మంజు నాయక్ దేవరాజ్ నాయక్ నాగరాజు నాయక్ సంత్ సేవాలాల్ మహారాజ్ కు సంబంధించిన చరిత్రను వివరిస్తూ భక్తిగీతాలను ఆలపించారు. సేవాలాల్ మహారాజ్ అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చెప్పారని సేవాలాల్ మహారాజ్ బోధనాల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి చేశారని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడిన మహనీయులు మహనీయులు సంత్ సేవాలాల్ అని పేర్కొన్నారు. బంజారాలలో మూఢనమ్మకాలను తొలగించి తొలగించి జాతి అభివృద్ధికి జాతి సంరక్షణకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం బంజారాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయంగా ఎదగడానికి అన్ని పార్టీల వారు తమకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని వారు వివిధ పార్టీలకు విన్నవించారు. అనంతరం అక్కడ విచేసిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో బంజారాల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కొండకమర్లలో గురువారం పర్యటించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీఆర్వో భార్య లక్ష్మీనరసింహను, అలాగే శివ య్య, మస్తాన్, తోపాటు ఎగువ ఎస్సీ కాల నీకి చెందిన గంగుల మ్మ మునిస్వామి, కుటుంబ సభ్యులను మాట్లాడి వారి సమ స్యలు అడిగి తెలుసు కుని, వారికి ధైర్యం చెప్పారు అలాగే ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట కన్వీనర్ రాజు నాయు డు, స్థానిక నాయకులు ఎద్దుల రామసుబ్బా రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ చౌదరి, అగ్రి బోర్డు చైర్మన్, లక్ష్మిరెడ్డి, రైతు సంఘం నాయకులు , అశ్వర్థ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల శామీర్ భాష శ్రీనివాస్ రెడ్డి, అంజినప్ప, వెంకటరమణ, తో పాటు పలువురు నాయకులు కార్య కర్తలు ఉన్నారు. తదనంతరం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ఈనెల 18న రాప్తాడు లో జరిగే, జగనన్న సిద్ధం సభకు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# సమాన బాధ్యతలు, అధికారాలు ఇవ్వాలి

**- కడప ఆర్జెడి రాఘువ రెడ్డికి ఎంఈఓ 2లు వినతి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రాష్ట్రవ్యాప్తంగా గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వ విద్య పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న తమకు ఎంఈఓ 1తో సమానంగా అధికారాలు, బాధ్యతలు ఇవ్వాలని కడప ఆర్జెడి రాఘువ రెడ్డికి ఎంఈఓ 2 అసోసియేషన్ నాయకులు గురువారం నగరంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో 2 అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఎంఈఓ జాబ్ చార్ట్ లో అకాడమిక్ విషయాలైన పాఠశాల విజిట్లు, ఇన్స్పెక్షన్లు కేవలం ఎంఈఓ 1 లకు మాత్రమే కేటాయిచా రని, స్కీములు మానిటర్ చేయడం ఎంఈఓ 2 లకు కేటాయించారన్నారు. కావున ఎంఈఓ 2 లకు సమాన అధికారాలు సమాన బాధ్యతలు పంచుతూ ఎంఈఓ 1 , 2 లకు రివైజ్డ్ జాబ్ చార్ట్ ను ప్రకటించాలన్నారు.ప్రస్తుతం ఎంఈఓ 2 జీతాలు ఏడి 1 వద్ద, ఇతర సర్వీసు విషయాలు డివైఈవోల వద్ద జరుగుతున్నాయన్నాని, డీఈవో వద్ద సర్వీసు విషయాలు కేటాయించి జీతము చేసుకోవడానికి ఎంఈఓ 2 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్ ఇవ్వాలని కోరారు. ఈవో 1పోస్ట్ ఖాళీగా ఉంటే ఆ స్థానంలో అదే మండలానికి చెందిన ఎంఈఓ 2 కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాలని కోరారు.అటెండెన్స్ యాప్ లో ఎంఈఓ 2 ల లీవ్ అప్రూవల్ ఎంఈఓ 1 వద్ద కాకుండా డి వై ఈ ఓ లేదా డీఈవో కు మార్చాలని,ఎంఆర్సి కేంద్రంలో రెండు గదులు ఉన్నప్పటికీ చాలాచోట్ల ఎంఈఓ 2 లకు ప్రత్యేక గది కేటాయించబడలేదన్నారు. ఎంఈఓ 1 కి ఒక గది ఎంఈఓ 2 కి ఒక గది కేటాయించబడేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఎంఆర్సి సిబ్బందికి తగిన అకామిడేషన్ చూపించాలన్నారు. వివిధ పథకాల అమలు పూర్తిస్థాయిలో చేయాలంటే ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్పిల సహకారం అవసరము కోసం జీతం క్లైమ్ లో ఎంఈఓ 1 తో పాటు ఎం ఈ ఓ 2 సంతకం కూడా తప్పనిసరి చేయాలన్నారు.ఎంఈఓ 2 పోస్ట్ నూతనంగా క్రియేట్ చేశారు కాబట్టి ఫర్నిచర్ అనగా టేబుల్, కుర్చీ, అల్మరా ,కంప్యూటర్ ,ప్రింటర్ మున్నగు సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు. పై సమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్జెడిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు భవాని శంకర్, గౌరవాధ్యక్షులు లింగ నాయక్, కోశాధికారి తిప్పే స్వామి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గురు ప్రసాద్ , కార్యవర్గ సభ్యులుఓబుళపతి, మల్లికార్జున, బాబులు పాల్గొన్నారు.

## కార్మికుల హామీలపై మాట తప్పిన ప్రభుత్వం

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను జీవో రూపంలో ఇవ్వకుండా ప్రభుత్వం మాట తప్పిందని మున్సిపల్ కార్మికుల జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరపాలక సంస్థ మున్సిపల్ ఆఫీస్ ముందర మున్సిపల్ కార్మికుల ధర్నా కార్యక్రమంలో ఏటీఎం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి నడిరోడ్డు మీద వదిలేసిందన్నారు . ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ మోసం చేస్తూ వెన్నుపోటు పొడిచాడం సరైన పద్ధతి కాదంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యత వహిస్తే కలిసి వచ్చే సంఘాల్ని కలుపుకొని ప్రజల మద్దతు తీసుకొని మరొక్క సారి సమ్మె బాట పట్టడానికి సంసిద్ధమవుతామని తెలిపారు.మున్సిపల్ కార్మికుల సమస్యల పైన వినత పత్రం మున్సిపల్ ఆఫీస్ ఎంహెచ్ఓ ఇన్చార్జ్ సంగం శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు గురు రాజా నగర అధ్యక్ష కార్యదర్శులు ఎర్రి స్వామి తిరుమలేష్ ఇంజనీరింగ్ సెక్షన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున సంజీవ రాయుడు రెగ్యులర్ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు ఎల్ ముత్తురాజు ఎం నల్లప్ప ఉపాధ్యక్షులు శశింద్ర కుమార్ మహిళా కన్వీనర్ మంత్రి వరలక్ష్మి సర్దార్ అమ్మ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఆదినారాయణ కమిటీ సభ్యులు శ్రీనివాస్ మూర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వంచే నిర్మాంచిన టిడ్కో ఇళ్లను అతి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం పట్టణంలోని టీ డ్కో ఇళ్ల నిర్మాణము తీరును వారు స్వయంగా పరిశీలించారు. మొత్తం 1450 ఇళ్లు ఎంతవరకు పూర్తి అయినవి? ఇంకను పెండింగ్ ఎంత ఉంది? రోడ్డు, తాగునీరు, విద్యుత్ వ్యవస్థ, తదితర సౌకర్యాలపై టిట్కో డిఇ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఇంటి నిర్మాణం మరో 20రోజుల లోపల పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, మున్సిపల్



ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, టిటికో ఏజెన్సీ దారులు, పలువురు వార్డు కౌన్సిలర్లు, మాజీవైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తం రెడ్డి మేడాపురం వెంకటేశ్‌తో పాటు బాల్రెడ్డి, చాంద్ బాషా, సరితాల భాష, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి ఉచితంగా వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం

**- మంత్రి ఉషశ్రీ చరణ్**





**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించ డమే జగనన్న లక్ష్యం అని రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. గురువారం రొద్దం మండలంలోని రెడ్డిపల్లి, తురకలా పట్నం గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించి ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా ఒక మంచి ఆలోచనతో సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అక్కులప్ప, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛంద్ర స్టేట్ డైరెక్టర్ నారాయణరెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ శ్రీనివాసులు, సి నారాయణ రెడ్డి, జెట్టి మారుతి రెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, వినయ్ విజయ్ రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు నాగేంద్ర, రాము, వైద్య సిబ్బంది వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

**- ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ గేట్ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ వైస్ ప్రెసిడెంట్ వైజెపి. కుమార్ డిపో అధ్యక్ష,కార్యదర్శులు ప్రభాకర్, మధు మాట్లాడుతూ జేఏసీ లో భాగంగా ఎన్ఎంయుఏ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 15 తేదీతో పాటు 16వ తేదీ రెండు రోజులు పాటు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. అలాగే డిపో పరిధిలో ఏపీ ఎన్జీవోలతో పాటు మిగిలిన ఉద్యోగ సంఘాలతో కలిసి టీ విరామ సమయంలో గేట్ ధర్నా కూడా నిర్వహించామని తెలిపారు. గతంలో ఆర్టీసీలో ఇచ్చిన విధంగానే అన్ని కేటగిరీల ఉద్యోగులకు 2011 నారమ్స్ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని, పనిష్మెంట్లను అడ్డంకింగా చూపి ప్రమోషన్లను నిరాకించరాదని తెలిపారు. రిటైర్మెంట్ లేదా మృతి చెందిన ఉద్యోగుల సెటిల్మెంట్ విషయంలో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. 2016కు ముందు మృతి చెందిన ఉద్యోగుల వారసులకు కూడా ఆర్టీసీ సర్వీసు రూల్స్ ప్రకారం కారుణ్య నియామకాలు జరిపి, ఉద్యోగ భృతిని తప్పక



కలిగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న బస్సులలో కాల పరిమితి పూర్తి అయి మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయని, యాజమాన్యం ప్రభుత్వంతో చర్చించి, మూడు వేలు కొత్త బస్సులను కొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా వెంటనే డైరెక్ట్ రిక్రూట్మెంట్ చేపట్టుట ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలు ఈనెల 17న తాలూకా కేంద్రాల్లో ర్యాలీ, ధర్నా నిర్వహణ, 20వ తేదీన కలెక్టరేట్ల వద్ద ర్యాలీ, ధర్నా, ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు జిల్లా కేంద్రాల పర్యటనలు, 27వ తేదీన సమస్యల పరిష్కారంపై చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు హరికృష్ణ, కుమార్, నాయకులు హనుమాన్, వైవియన్ రెడ్డి, గోపాల్ తో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

**రామగిరి మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్డులను గురువారం రామగిరి మండల కేంద్రంలో సర్పంచ్ మీనిగా నాగరాజు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ కార్డులను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషు గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు, ఆశ వర్కర్లు నాగరత్న పాల్గొన్నారు.



## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి పూజా వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్ఎల్వీ మార్కెట్ పాత బస్టాండ్ వద్ద గల శ్రీ సుబ్రహ్మణ్య నాగ దేవతల కట్ట ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే సుబ్రమణ్య నాగదేవతల ఉత్సవ విగ్రహాలను వివిధ అభిషేకాలతో పాటు పాలాభిషేకములు నిర్వహించారు. తదుపరి వివిధ పూలమాలలతో అలంకరణ చేసిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. విగ్రహాలకు భక్తాదులచే పాలాభిషేకం కూడా నిర్వహించారు. తదుపరి దాత చేతుల మీదుగా వెండి కవచ సమర్పణ కూడా నిర్వహించారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఈ షష్టి పూజలు వేడుకలు భక్తుల నడుమ, ఆలయ కమిటీ తరపున నిర్వహించారు. ఈ సుబ్రహ్మణ్య షష్టి పూజలు నిర్వహించడం వలన మనిషికి చక్కటి ప్రశాంతి తో పాటు కుటుంబంలో కష్టాలు తొలగి సుఖవంతమైన జీవితాన్ని గడుపుతారని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వాలంటీర్లు, ఆలయ కమిటీ, భక్తాదులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి రేసులో స్వామీజీ

**–హిందూపురం బిజెపి టికెట్ ఆశిస్తున్న పరిపూర్ణ నంద**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలో గురువారం స్వామి పరిపూర్ణానంద తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. స్వామి పరిపూర్ణానంద మాట్లాడుతూ బిజెపి అంటేనే ఒక క్రమశిక్షణ గల పార్టీ అందుకనే బిజెపిని ఎన్నుకున్న బిజెపి తెలుగుదేశం జనసేన పొత్తు కుదిరితే హిందూపురం ఎంపీ టికెట్ దాదాపు ఖరారు అయినట్లు అని స్వామీజీ అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను అని అందుకోసమే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా తాను నిలబడుతున్నానని ప్రజల అందరూ ఆదరించాలని, బిజెపి అధిష్టానానికి హిందూపురం నుండి నిలబడుతున్నానని కోరడమైందని స్వామి పరిపూర్ణానంద తెలిపారు. నాకు అన్ని మతాలు ఒక్కటే అని స్వామి పరిపూర్ణానంద అన్నారు. ఏది ఏమైనా హిందూపురం ఎంపీ టికెట్ తనకే వస్తుందని స్వామి పరిపూర్ణానంద ధీమా వ్యక్తం చేశారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

**- స్పందన ఆసుపత్రి డాక్టర్ సోనియా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశ స్థాయిలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని స్పందన ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు విషయాలు వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు విద్య, వైద్య రంగాలలో రాణిస్తూ మంచి గుర్తింపు కూడా పొందడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.. స్త్రీ అత్యున్నతంగా విద్యావంతురాలు అయితే సమాజ వికాసం గొప్పగా ఉంటుందన్నారు. మహిళను గౌరవించినప్పుడే, అక్కడ విజయాలు చేకూరుతాయని తెలిపారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో టింబక్టు కలెక్టివ్ ఉచిత న్యాయ సేవా సదస్సును బుధవారం దుర్గాశక్తి సొసైటీ అధ్యక్షురాలు లక్ష్మమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించి మహిళల నిర్ణయాధికారాల గురించి తెలిపారు. అనంతరం సొసైటీ ప్రధాన కార్యనిర్వహణ అధికారి కవిత మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఏ విధంగా హింసకు గురవుతున్నారని మహిళలు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకొని సమాజంలో ఏ విధంగా జీవించాలో తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబంలో మహిళ యొక్క విలువలు బాల్య వివాహాల గురించి నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి సీఈఓ రమీజా, ప్రోగ్రాం మేనేజర్ సుకన్య, ప్రోగ్రాం అసోసియేట్ గౌరీ, అశ్వని, మహాశక్తి పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి బాబా గుడిలో ప్రత్యేక పూజలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అనే రోజు బాబాకు ప్రీతి దినం కావడంతో భక్తాదురు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలను నిర్వహించుకున్నారు. దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం తో పాటు ఆలయ అభివృద్ధి కూడా చేపట్టడం జరిగిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వైకాపా ప్రభుత్వంలోనే బీసీలకు సముచిత న్యాయం

మడకశిర మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని మడకశిర నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు అశోక్ బాబు పేర్కొన్నారు. సిద్ధం సభకు జన సమీకరణ కోసం స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హల్కూర్ కాంతరాజుకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ విభాగపు ఉపాధ్యక్షుడిగా నియమించడంతో స్థానిక నేతలు ఘనంగా సన్మానించారు .సందర్భంగా పార్టీ పరిశీలకుడు పోకల అశోక్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని బీసీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఆ దిశగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు సమకూర్చిన ఘనత ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు.బీసీ సంక్షేమాన్ని కాంక్షించి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. బిసి సామాజిక వర్గాలు వైకాపా వెన్నంటి ఉండడంతో టిడిపి అధినేత చంద్రబాబుకు భయం చుట్టుకొని ఇతర పార్టీల పొత్తు కోసం వెంపర్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పరేషన్ చేర్సన్ డాక్టరు నళిని రంగే గౌడు, మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి ఈరలక్కప్ప,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి అనంతరాజు, మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్ రెడ్డి , పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప తదితర నేతలు పాల్గొన్నారు.



# నేడు బలిజ శంఖారావం

## – బైక్ ర్యాలీ జయప్రదం చేయండి

కదిరి, మేజర్ న్యూస్: శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా శుక్రవారం కదిరి పట్టణంలో అండ్ బి బంగ్లా నుండి పెద్ద ఎత్తున బైక్ నిర్వ హిస్తున్నట్లు శ్రీకృష్ణదేవ రాయ బలిజ సేవా సం ఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతకుంట రమేష్ బాబు, శ్రీనివాసులు, ఆది, కదిరి పట్టణ బలిజ సేవా సంఘం అధ్యక్షులు కూనక పుల్లయ్య తెలిపారు. బలిజ శంఖారావం కార్యక్రమంలో భాగంగా బైక్రాల నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కదిలి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సోదరులు ప్రతి ఒక్క రు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అఖిల భారత సమాఖ్య జిల్లా అధ్యక్షులు గువ్వల శ్రీనివాసులు, నియో జకవర్గ కాపు రాజకీయ జేఏసీ అధ్యక్షులు పసుపులేటి సురేష్ కుమార్, కాపునాడు నాయకులు కొండా మల్లికార్జున, బలిజ కాపునాడు జిల్లా అధ్యక్షులు నాదెండ్ల వెంకట ప్రసాద్, ఆర్పిఎఫ్ నాయకులు ఎర్రం శెట్టి రమేష్, కూటల లక్ష్మన్న, యువజన సంఘం అధ్యక్షులు గరుడాల రమణ, బలిజ సేన నాయకులు జనార్ధన, రాము, కంచం నాగేంద్రప్రసాద్, చిన్న, నాగరాజు, ఎద్దుల రాముడు, బాగేపల్లి అశోక్, మల్లికార్జున, జితేంద్ర, భైరీశెట్టి, శ్రీనుపాల్గొన్నారు.



# వైసిపి విస్తృతస్థాయి సమావేశం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శివాలయం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో వైసిపి నాయకులు సమావేశం నిర్వహించారు. వైసిపి అభ్యర్థి మక్బుల్ అ హ్మద్, పూల శ్రీనివాస్ రెడ్డి ,వజ్ర భాస్కర్ రెడ్డి, బత్తల వెంకటరమణ, స్థానిక సింగల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, బీసీ నేత బాల కృష్ణ నాయుడు, ము ఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ త్వరలో జరగ బోవు సీఎం సిద్ధం సభ కు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసే విజయవంతం చేయా లని కోరారు. గ్రామాల స్థాయి నుంచి తన వం తు బాధ్యతగా తీసు కొని ప్రతి ఒక్కరూ సిద్ధం సభకు హాజర య్యే విధంగా చూసి హాజరైన వారిని తిరిగి ఇంటికి చేరేవరకు బాధ్ త తీసుకోవాలని నా యకులకు సూచిం చారు. ఈ కార్యక్ర మంలో శామీర్ భాష, అస్లాం, మగ్గం రామాం జి,బాబ్జాన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.



# ప్రధాన శాస్త్రవేత్త సంపత్‌కుమార్‌కు వినతి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని వ్యవ సాయ పరిశోధన కేంద్రంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని కోరుతూ గురువారం వ్యవసాయ పరిశోధన కేంద్రం కాంట్రాక్ట్ వర్క ర్స్ యూనియన్ , సిఐటియు ఆధ్వర్యం లో ప్రధాన శాస్త్రవేత్త సంపత్ కుమార్ కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికు లందరినీ ఆప్కాస్ చేర్చాలని, వేతనంతో కూడిన సెలవులు అమలు చేయాలని, పని ప్రదేశంలో కార్మికులు పాముకాటు ఇతర ప్రమాదాల గురైనప్పు డు రీసెర్చ్ స్టేషన్ అధికారులు బాధ్యత తీసుకొని వైద్యం చేయించాలన్నారు. ఈ కార్యక్ర మంలో వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మావతి, ఫాతి మా, మంజుల, ప్రమీ ల, సరస్వతి. సీఐటీ యూ నాయకులు జగన్మోహన్, రామ్మో హన్, గంగప్ప, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై బీజేపీ నిరసన

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ప్రజా పోరుయాత్ర శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రజా పోరుయాత్ర జిల్లా కన్వీనర్ రొద్దం ఉత్తమ రెడ్డి అధ్యక్షతన బీజేపీ జిల్లా నాయకులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజా పోరుయాత్ర రాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలు గా వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా పోరు యాత్ర ఈ నెల 21 నుంచి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజులు నిరసన కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలకు కరపత్రాలు తో వివరించాలని తెలియజేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న ప్రజా రంజిత పాలనపై, కేంద్ర పథకాలపై ప్రజలకు వివరించే విధంగా నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండల, అసెంబ్లీ, పార్లమెంటు స్థాయిలో పెద్ద ఎత్తున బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ సభలకు రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో



యసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.టి ఆంజనేయులు, పోరు యాత్ర జిల్లా కో కన్వీనర్లు సుమతి సురతాని, యం.వి.చలపతి , జిల్లా ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, కత్తి రాజారెడ్డి, అమరేంద్ర, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, రాష్ట్ర గీతకార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సునీల్ వైట్ల, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ బాలగంగాధర్, పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తనకల్లు ఎస్సైగా ధరణి బాబు

తనకల్లు, మేజర్ న్యూస్ : తనకల్లు మండల నూతన ఎస్సైగా ధరణి బాబు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టడం తోపాటు సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యల చేపడతామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతా వరణంలో సజావు ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తా మన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎఓ పాండురంగప్ప గురువారం మడకశిర నియోజకవర్గం నియోజకవర్గ పరిధిలోని అగ్రంపల్లి గ్రామంలో నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి అనే కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా గ్రామంలో ఘన స్వాగతం పలికారు.వారి వెంట మాజీ ఎంపీపీలు అశ్వర్త నారాయణ, ఆదినారాయణ, అమరాపురం టీడీపీ నాయకులు ఉగ్ర నరసింహ ఉన్నారు.



# తలుపుల మండలంలో ఖాళీ అవుతున్న వైసిపి

## – టిడిపి అధినేత చంద్రబాబు

## – పార్టీలో చేరిన మాజీ ఎంపీపీలు, నాయకులు

కదిరి, మేజర్ న్యూస్ : ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేరికలతో బలంగా తయారవుతుండగా... వైసిపి రోజు రోజు కు ఖాళీ అవుతోంది. తలుపుల మండలంలో వైసిపి పూర్తిగా ఖాళీ అవుతోంది. గురువారం కదిరి నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో అమరావతి లోని కేంద్ర పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో తలుపుల మండలానికి చెందిన మాజీ ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు టిడిపి కండువా కప్పుకున్నారు. మాజీ ఎంపీపీలు ఆవుల మనోహర్ రెడ్డి, విజయ రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, సర్పంచులు సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు. పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ లను నాయకులకు చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపి, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాల ని సూచించారు. కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చె న్నా నాయుడు, కదిరి టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి భార్గవ రెడ్డి ఉన్నారు.



# ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కదిరి డిపో నందు నేషనల్ మజ్దూ ర్ యూనిటీ అసోసి యేషన్ నాయకులు, సభ్యులు ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి మోహన్, ఎన్వి రమణ మాట్లాడుతూ ప్రభు త్వంలో విలీనం కాబడిన ఆర్టీసీ ఉద్యోగు లకు 2020 సంవత్స రం నుండి 2023 వరకు దాదాపు నాలు గు సంవత్సరాల లీవ్ ఎంగేజ్మెంట్ బాకీ ఉన్నదని, రూ.7 కోట్లు బకాయిలు, కరువు భత్యం బకాయిలు, సెటిల్మెంట్ బకాయిలు ఇన్సూరెన్స్ బకాయిలు ఇవ్వాలని, కారుణ్య నియా మకాలు, కొత్త బస్సులు కొనుగోలు ఇలా ఎన్నో సమస్యలు ప్రభుత్వంలో విలీ నమైన తర్వాత ఏపీఎస్ ఆర్టీసీలు ఏర్పడి ఆర్టీసీలో ఉద్యో గులకు చాలా సమ స్యలు ఉత్పన్న మయ్యాయి. ప్రభు త్వము వెంటనే ఈ సమస్యలకు పరిష్కారం చూపించి ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ అసోసియేషన్ డిపో కార్యదర్శి బైరిశెట్టి, జిల్లా అధ్యక్షుడు అశ్వర్ధమయ్య, ఓబు లేసు, నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ, హనుమంత రెడ్డి, సోమిరెడ్డి, రామ్మో హన్, మల్లికార్జున, గంగన్న, నాయకులు పాల్గొన్నారు.



# ఏపీఓగా సుధాకర్ బాధ్యతలు స్వీకరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓడి చెరువు మండల ఉపాధి హామీ అధికారి ఏపీవో సోమశేఖర్ రెడ్డి ఇటీవల బదిలీ అ య్యారు. ఆయన స్థానంలో గురువారం ఏపీఓగా సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించక ముందు ఏపీఓ ఎంపీడీఓ, ఇతర అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఉపాధి హామీ సిబ్బంది మర్యాదపూర్వకంగా పరిచయం చేసుకు న్నారు. అనంతరం నూతన ఏపీఓను టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# భూఅభివృద్ధి పనులు సద్వినియోగం చేసుకోండి

రొళ్ల, మేజర్ న్యూస్ : , గ్రామీణ ప్రాంతాల్లో పేద రైతులకు ఆర్డీటి కల్పించే భూ అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలని మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని, బంద్రేపల్లి గ్రామంలో 68 మంది రైతుల భూములు సేద్యానికి, అనుకూలంగా ఉండేందుకు, పొలాల్లో రాళ్ళు, గుట్టలు, చెట్లు, తొలగించి, భూభివృద్ధి పనులు ప్రారంభించారు. గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని రొళ్ల ఆర్డీటి ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ రవికుమార్, రైతులు పాల్గొన్నారు.



# ఆసరాతో అక్కా చెల్లెమ్మలకు భరోసా...

**– రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు**

**శింగనమల మేజర్ న్యూస్ :**మహిళలు ఆర్థికంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన నాడే అన్ని రంగాల్లో ముందంజ వేయగలుగుతారని ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకే అందించడం ద్వారా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికార తకు పెద్ద పీట వేశారని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. శింగనమల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో "వై.యస్.ఆర్ ఆసరా" నాలుగవ విడత లబ్ధి కార్యక్రమాన్ని సాంబశి వారెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు, ఎక్కడ మహిళలు సంతోషంగా ఉంటారో అక్కడ దేవతల ఆశీర్వాదం ఉంటుందని పెద్దలు చెబుతుం టారని, గతంలో వైయస్సార్, ప్రస్తుతం జగనన్న ముఖ్యమంత్రి కావడానికి అక్కచెల్లెమ్మలే కారణమన్నారు,గత టీడీపీ ప్రభుత్వ హయంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక మొండి చేయి చూపించిన విషయాన్ని గుర్తు చేశారు. నాటి పాదయాత్రలో మహిళల కోరిక మేరకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని ప్రకటించిన జగనన్న అధికారంలోకి వచ్చాక దశల వారీగా నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నెరవేర్చారని ప్రశంసించారు,



నియోజకవర్గ వ్యాప్తంగా వై.యస్.ఆర్. ఆసరా క్రింద 4,835 సంఘాలకు నాలుగు విడతల్లో మహిళలకు దాదాపు రూ.169.88 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. అలాగే వై.యస్.ఆర్. సున్నా వడ్డీ పథకం క్రింద నియోజకవర్గ వ్యాప్తంగా 6,047 సంఘాలకు దాదాపు రూ.41.82 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. జగనన్న ఆశీస్సులతో నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వీరాంజ నేయులును ఆశీర్వదించాలని కోరారు. జగనన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. కుల,మత పార్టీలకతీతంగా నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి డబ్బును జమ చేస్తున్నార న్నారు. గత టిడిపి పాలనలో ఇచ్చిన మాట తప్పితే నేడు జగనన్న ఇచ్చిన మాటనునిలబెట్టుకున్నారన్నారు. ఐదేళ్ల పరిపాలనలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. మండల వ్యాప్తంగా నాలుగవ విడత వైయస్సార్ ఆసరా పథకం కింద 630 సంఘాలకు దాదాపు రూ. 21.70 కోట్లు, వైయస్సార్ ' 0' వడ్డీ పథకం ద్వారా 844 సంఘాలకు దాదాపు రూ.5.39 కోట్లు లబ్ధిచేకూరిందన్నారు. సంక్షేమ పాలన కొనసాగా లంటే జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. అనంతరం రూ.5.45 కోట్లు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. మహిళలు, వైఎస్సార్సీపీ నాయకులు కలసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జగనన్న చేసిన మేలుని ఓట్ల రూపంలో చూపించి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుం టామని మహిళలు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి ఎంపీపీ యోగేశ్వరి నాటక అకాడమీ చైర్మన్ ప్రమీల ఎన్వి నారాయణ మట్లగొంది శివమ్మ చెన్నకేశవులు ఏపిఎం నారాయణ స్వామి సీసీలు రంగప్ప నాగేష్ సుబ్బరాయుడు చంద్రశేఖర ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మహిళాభివృద్ధిలో ఏపీ దేశానికే ఆదర్శం : మెట్టు గోవిందరెడ్డి

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్ మైదానం (వెలుగు సిబ్బంది) ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మెప్మా మహిళలకు, అక్కాచెల్లెమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నాల్గవ విడత వైయస్సార్ ఆసరా నిధులకు సంబంధించి మెగా చెక్కును మహిళలకు రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ మహిళాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఏపీలో తెలుగుదేశం ఇతర ప్రతిపక్షాలతో పాటు ఎల్లో మీడియా నిత్యం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో పారదర్శకంగా నేరుగా వారి అకౌంట్లోకి నగదును బదిలీ చేస్తుంటే చూసి ఓర్చుకోలేని వారు రాష్ట్రంలో అభివృద్ధి లేదు అంటూ మొదలు పెట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అధికార కోసం చంద్రబాబులాగా జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేయలేదని, ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కృషి చేస్తూన్నారని అన్నారు. డి హీరేహాళ్



మండలం 718 మహిళా సంఘం గ్రూపులకు, 7039 అక్కచెల్లెమ్మలకు నాలుగో ఏడాది కూడా డ్వాక్రా రుణమాఫీకి రూ.5కోట్లు09లక్షల రూపాయలను మహిళల ఖాతాల్లో ఒక్క రుణమాఫీకే జమ అయిందన్నారు. అక్కచెల్లెమ్మలను మహారాణులుగా చేయడమే జగనన్న లక్ష్యం అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరో సారి జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా మహిళలు 'మందుకు, జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అక్కాచెల్లెళ్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్, డి హీరేహాళ్ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, జడ్పీటీసీ హసీనా భాను, ఎంపీపీ పవిత్ర, రాళ్ల తిమ్మారెడ్డి, మైనారిటీ నాయకులు హాజీ రహంతుల్లా, గంగాధర్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, మండల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.



నారా భువనేశ్వరికి ఘనంగా వీడ్కోలు పలికిన

# తెలుగు తమ్ముళ్లు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లాలో మూడు రోజులు పర్యటన ముగించుకొని గన్నవనానికి బయలుదేరిన భువనేశ్వర్ కి తెలుగు తమ్ముళ్లు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం సత్యసాయి విమానాశ్రయంలో నుంచి ప్రత్యేక విమానంలో గన్నవారానికి బయలుదేరి వెళ్లారు. జిల్లాలో మూడు రోజులపాటు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్థాపానికి గురిచెంది మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఆమె పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పుట్టపర్తి, ఒడిసి, కదిరి, రామగిరి, రాప్తాడు, ధర్మవరం, మడకశిర మండలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో తనకు సహకరించిన మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత తో పాటు జిల్లా అధ్యక్షుడు బికే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్పతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు సహకరించిన వారందరికీ కృతజ్ఞత లు తెలుపుతున్నాను అన్నారు. సత్య సాయి విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికిన వారిలో పల్లె రఘునాథ్ రెడ్డి,పరిటాల సునీత, బి.కె పార్థసారథి తో పాటు టిడిపి నాయకులు పెనుగొండ సబితమ్మ, బండారు శ్రావణి,సామకోటి ఆదినారాయణ, జయప్రకా ష్, శుభ చంద్ర, బొమ్మయ్య, శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు.

# ఆదర్శ పురుషుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

**– జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శ పురుషుడని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి మహొత్సవాల సందర్భంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన జిల్లాలోని రాంజీ నాయక్ తండాలో జన్మించారన్నారు. సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాతనే తన మార్గదర్శకరాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకుని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడన్నారు. సమస్త జీవకోటికి మాతృ రూపంగా వెలసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కానీ ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారన్నారు. హింస పాపమని, మత్తు ధూమపానం శాపమని హితువు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుషుడయ్యారన్నారు. సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారన్నారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని, ఆయన బోధనల ద్వారా బంజారా జాతి పురోగమించిందన్నారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు నీలమయ్య, రవీంద్ర, ఆనంద్, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, గురుకులాల కన్వీనర్ ప్రిన్సిపల్ అర్జున్ నాయక్, డిటిడబ్ల్యూఓ కార్యాలయం సూపరింటెండెంట్ రమేష్, కలెక్టరేట్, డిటిడబ్ల్యూఓ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్స్ ఫీజుల పేరుతో వేలాది రూపాయల దోపిడీ

-ప్రైవేట్ కళాశాలల పై చర్యలకు డిమాండ్
-ఆర్డీఓకు విన్నవించిన ఎఐఎస్బి



**ధర్మవరం మేజర్ న్యూస్.** ప్రైవేట్ యాజమాన్యం ప్రాక్టికల్స్ పరీక్షల ఫీజు పేరుతో విచ్చలవిడిగా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అలాంటి కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి నాయకులు గురువారం ఆర్డిఓ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగాఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య, జిల్లా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఉన్న ప్రైవైట్ జూనియర్ కళాశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా విద్యార్థుల నుండి ప్రాక్టికల్స్ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనీ వారు విన్నవించారు. కనీసం విద్యార్థులతో కనీసపు ఫీజు దాదాపుగా 300 నుంచి 500 వరకు వసూలు చేయాల్సి ఉండగా ప్రతి విద్యార్థితో రూ. 2500 నుంచి రూ.3000 వరకు వసూలు చేసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.

గత సంవత్సరంలోనూ విద్యాశాఖ అధికారులకు ఇలాంటి సమస్య పైన హెచ్చరించినా కూడా అప్పుడు తాత్కాలికంగా మందలించి ప్రైవేట్ కళాశాల యాజమాన్యం వాళ్ళని వదిలేసారే కానీ ఎటువంటి చర్యలు తీసుకో లేదన్నారు.దీంతో మరింత విచ్చలవిడిగా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు దోపిడీ చేస్తున్నారన్నారు. కాబట్టి తక్షణమే వారి పై చర్యలు తీసుకొని కళాశాలను సీజ్ చేసి ఏదైతే విద్యార్థుల నుంచి ఎక్కువ శాతం డబ్బులు వసూలు చేశారో డబ్బు మొత్తాన్ని విద్యార్థులకు తిరిగి ఇప్పించాలని అఖిలభారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బిగా కోరుచున్నామన్నారు. లేని పక్షాన పెద్ద ఎత్తున కళాశాల ముందు ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్, ఏఐఎస్బి పట్టణ ఉపాధ్యక్షులు జయపాల్, ఏఐఎస్ బి పట్టణ నాయకులు గణేష్, యాసీన్, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన జవానులకు ఘనంగా నివాళులు

- ఆదర్శ సేవా సంఘం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సరిగ్గా ఐదేళ్ల కిందట ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామాలో సైనిక వాహన శ్రేణిపై పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడిన లో 40 మంది సైనికులు మృతి చెందారు. నేటికీ ఒక సంవత్సరం పూర్తి కావడంతో, పట్టణంలోని ఆదర్శ పార్కు నందు అమరులైన వారికి ఆదర్శ సేవా సంఘం సభ్యులు ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న ప్రకాష్ బిమిశెట్టి కృష్ణమూర్తి, గుద్దిట్టి నాగార్జున, అడ్వకేట్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం జవానులు ప్రాణాలు అర్పించడం దేశం గర్వించదగ్గ విషయమని, ఉగ్రవాదుల ఆత్మహుతి దాడిలో 40మంది సైనికులు మృతి చెందడం ఆ కుటుంబాలు శోకసముద్రంలో మున గడం బాధాకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశం నాకేమీ ఇచ్చింది అని అనకుండా-దేశం కోసం తాను ఏమి చేశాను అన్న ఆలోచనతో ముందుకు వెళితే దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. జమ్ము నుంచి సైనికులు శ్రీనగర్ కు వెళుతుండగా అనుకోకుండా ఈ ఆత్మహుతి దాడి జరగడం, దేశ ప్రజల హృదయాలను కన్నీటి పర్యంతం చేశాయి అని తెలిపారు. అమరులైన 40మంది సైనికులకు కొవ్వొత్తులతో వారు తమ సంతాప నివాళులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీరాములు, పవన్ కుమార్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగస్తులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రక్తహీనత నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పోషకాహార లోపం, మట్టి ద్వారా సంక్రమించే పరాన్న జీవుల వలన విద్యార్థుల్లో రక్తహీనత ఏర్పడుతుందని, వాటి నిర్మూలనకు ఐరన్ పోలిక్ మాత్రలను తీసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ విద్యార్థులకు సూచించారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రక్తహీనత నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గురువారం విద్యార్థులకు ఇచ్చే ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ అధిక రక్తహీనత వలన విద్యార్థుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తుందని చెప్పారు. ఏ పని మీద ఆసక్తి లేకపోవడం, తరచూ అనారోగ్యానికి గురికావడం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. దీంతో పిల్లలు పాఠశాలకు గైర్హాజరై హాజరు శాతం తగ్గిపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆరు బయట చెప్పులు ధరించి తిరగడం, చేతుల శుభ్రత పాటించడం, బహిరంగ మలవిసర్జన చేయకుండా ఉండాలని విద్యార్థులకు దేశానిర్దేశం చేశారు. ప్రతివారం పాఠశాలలో ఇచ్చే ఐరన్ పోలిక మాత్రలు క్రమం తప్పకుండా వాడాలని బడి పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఏఎన్ఎం అనూష, సిఓ భగవాన్ దాస్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

-ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని మండల ప్రజలకు తాగునీరు, విద్యుత్తు, తదితర సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు తమ విధులు నిర్వర్తించాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో గురువారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన నిర్వహించగా, ఎంపీడీవో అమృత్ రాజ్, తహశీల్దార్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సభకు హాజరైన సభ్యులకు చదివి వినిపించారు. ముఖ్యంగా విద్యుత్తు, తాగునీరు, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ పట్ల అధికారులు సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి తేడాలు ఉండకూడదని, కనీసం రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు చెప్పారు. జగనన్న లేఔట్లలో ఎక్కడబడితే అక్కడ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ఉండకూడదని విద్యుత్ ఏ ఈ గురుమూర్తికి ఆదేశించారు. అంగన్వాడీల నిర్వహణ గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్నట్లు పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయని అంగన్వాడీ సూపర్వైజర్ లను నిలదీశారు. నిర్దేశిత పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను సభ్యులకు వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి చంద్రమౌళి, ఎంపీటీసీ సభ్యులు ఈడిగ ప్రసాద్, వెంకటేశులు, మోపిడి సర్పంచ్ సిద్ధప్ప, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ ఫమీదా, వెలుగు ఏపీఎం శివయ్య, వైద్యాధికారులు డాక్టర్ అనికేత్, పావని, ఉపాధి ఏపీవో విమల, ఆర్ అండ్ బి జేఈఈ కావ్య, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సర్వజన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్సతో ప్రాణాన్ని కాపాడినట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వారు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. నగరానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. క్యాన్సర్ చికిత్సలో కణతి నిర్ధారక పరీక్ష ఎంతో ముఖ్యమైనది అని వారు తెలిపారు. ఈ పరీక్షను అల్ట్రాసౌండ్ సిటి స్కాన్ పరీక్షలలో చేయవచ్చని అన్నారు. తనతి ఉన్న అవయవాన్ని బట్టి ఏ విధానంలో చేయవలెనని నిర్ధారించుకోవాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా సిటి గైడెడ్ లంగ్ బయాప్సి ద్వారా చికిత్సను అందించడం జరిగిందన్నారు. రోగికి ఊపిరితిత్తులలో ఒక క్యాన్సర్ కణ తిని గుర్తించిన తర్వాత నిర్ధారణ కోసం బయాప్సీ చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుగ్గులబండ కార్యక్రమం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్తిలో గత ఐదురోజుల నుండి కుందుర్పిలో జరుగుతున్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పానకాలబండ్ల కార్యక్రమం జరిగింది. బండ్లలో పానకనుంచి గ్రామపుర విధుల గుండా ఊరేగించి అనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎస్ఐ వెంకటస్వామి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దొంగకు ఆరు నెలలు జైలు శిక్ష



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు నార్పల గ్రామానికి చెందిన బోసే సుభాష్ 20స' ముద్దాయికి ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ముద్దాయి తాడపత్రి రూరల్ పోలీస్ స్టేషన్, పుట్లూరు, ఎల్లనూరు పోలీస్ స్టేషన్ల నందు దొంగతనం కేసులో ముద్దాయిగా నిర్ధారణ అవడంతో తాడపత్రి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి చంద్రశేఖర్ రెడ్డి గురువారం ముద్దాయికి ఆరు నెలలు జైలు శిక్ష విధించారు.

# ఉత్తమ సామాజిక, సువార్త సేవకు పురస్కారం

-సన్మానం అందుకొన్న చల్లా కిషోర్ చౌదరి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ సువార్తికురాలు, దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్, రాజశేఖరరెడ్డి సోదరి, డాక్టర్ వైఎస్ విమల రెడ్డి, అనంతపురం శాసన సభ్యులు అనంత వెంకటరామి రెడ్డిచే కళ్యాణదుర్గంకు చెందిన రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సువార్తికుడు చల్లా కిషోర్ చౌదరి కి ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన ఒక ప్రెస్ మీట్ విడుదల చేశారు. సామాజిక సేవలో ముందుండాలి అని, సువార్త సేవలో మరింతగా కృషి చేయాలని వైఎస్ విమలమ్మ కోరారు. చల్లా కిషోర్ చౌదరి, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రేరణతో యువజన, విద్యార్థి రాజకీయాలలో రాణించి మంచి గుర్తింపు పొందరని, వారి తండ్రి పెద్దలు చల్లా రాజశేఖర్ చౌదరి కుడా నీతి నిజాయితీగా రాణించారాని అనంతపురం ఎమ్మెల్యే అనంత ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, చర్చ్ కమిటీ ప్రెసిడెంట్ చల్లా రాజశేఖర్ చౌదరి, పాస్టర్ మానేశే, రోజ్లీ రాజేష్, స్వరూప్, సెలిన చౌదరి, ప్రెస్కిల్లా, పాస్టర్స్ జాన్ పాల్, డేవిడ్ పాల్, చార్లెస్ నాయక్, జైపాల్ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.





# విద్యార్థుల చదువు విషయంలో నిర్లక్ష్యాన్ని సహించను

## – పదవ తరగతి పరీక్షల సమీక్ష సమావేశంలో విద్యాశాఖ ఆర్జెడి రాఘవరెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు విద్య కోసం వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తూ విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ఇలాంటి సమయంలో విద్యార్థులకు చదువు చెప్పడం, నేర్పించడంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వహిస్తే సయించనని విద్యాశాఖ కడప ఆర్జెడి రాఘవరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో 10వ తరగతి పరీక్షల పై సమీక్ష సమావేశం జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత, నగరపాలకు సంస్థ ఉన్నత పాఠశాలల, వివిధ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎం లు, ఎస్ ఓ లు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఆర్జేడి రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థుల చదువు విషయంలో అకాడమిక్ ఇయర్ ప్రారంభం నుంచి ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా జాబ్ చార్ట్లు పాటించి, విద్యార్థులకు సిలబస్ నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తే విద్యార్థులకు సులభంగా ఉంటుందని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు గడువు దగ్గర పడుతుందని ప్రధానోపాధ్యాయులు అందరూ అప్రమత్తంగా ఉండి మీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, ఎవరు వెనకబడి ఉన్నారు, అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధ్యాయుల చేత ఆయా సబ్జెక్టులలో మరింత ఎక్కువ చదివించి అన్ని పాఠశాలలను వంద శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే మెరుగైన స్థానంలో అనంతపురం జిల్లా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డిఇఓ నాగరాజు, డిప్యూటీ డిఈవోలు శ్రీనివాసరావు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై దాడి బిజెపి నిరంకుశ పాలనకు నిదర్శనం

## – నేడు దేశవ్యాప్త సమ్మె, భారత్ బందును జయప్రదం చేయండి –సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
రైతులు కార్మికుల పొట్టలు కొడుతూ వారి కష్టాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి గుణపాఠం నేర్పాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు కార్మికులు తమకు జరిగిన అన్యాయంపై పాలక ప్రభుత్వాలను ప్రశ్నిస్తుంటే వారిపై భద్రతా దళాలను రెచ్చగొట్టి అమానుష దాడులకు పాల్పడడం పాలు చూపించి విషం చిమ్మిన చందంగా ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించక పోవడంతో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బయల్దేరిన బాధితులను సరిహద్దుల్లోనే నిలిపి హింసాకాండను ప్రేరేపించడం బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని విరుచుకు పడ్డారు. అన్ని వర్గాల ప్రజలను కాపాడాల్సిన రక్షక భటులు పాలకుల తాయిలాలకు తలొగ్గి భక్షక భటులుగా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం 26



వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకం కి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల కేటాయించి 2 వందల పనిదినాలతోపాటు రోజు వారీ వేతనం 6 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఆహార భద్రత చట్టం తీసుకు రావాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు స్వస్తి పలికి కడప ఉక్కుపరిశ్రమను నిర్మించి ఆదుకోవాలన్నారు. నేడు దేశవ్యాప్త గ్రామీణ బందును పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్. శ్రీరాములు, సంతోష్ కుమార్,నాగరాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా,మిడిల్ క్లాస్ యూనియన్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## – ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె, భారత్ బంద్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే. రాజారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తడకలేరు లోని గుత్తి రూట్ ఆటో డ్రైవర్ల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలలో అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక రైతు నల్ల చట్టాలను, 44 చట్టాలను లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చిందని ఆరోపించారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడానికి బదులు స్మార్ట్ మీటర్లు బిగించి రైతులు నడ్డి విరిచే ప్రయత్నం చేసిందన్నారు. తక్షణమే స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, రైతులకు రుణమాఫీ చేయాలని , నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని పోలవరం ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ డ్రైవర్లకు ఉరి తీసే చట్టాలను రద్దు చేయాలని అసంఘటిత రంగంలో పని



చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, సాయి, కార్యదర్శి నాగేంద్ర ,సురేష్ బాబు, సుబ్బరాయుడు, నాగరాజు, శ్రీనివాసులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర కమిటీ ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏఐఎస్ ఎఫ్ అనంతపురం నగర కమిటీని గురువారం జరిగిన నగర సమితి సమావేశంలో ఎన్నుకున్నారు. నగర సమితి నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మంజునాథ్, ఉమా మహేష్, నగర ఉపాధ్యక్షులు వంశీ ,అశోక్ హరికృష్ణ ,నగర సహాయ కార్యదర్శిలు రారాజు, విశ్వనాథ్ ,ఆనంద్ హర్ష తోపాటు 19 కార్యవర్గం, 27 కౌన్సిల్ సభ్యులను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ మాట్లాడుతూ నగరంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు. నగరంలో ఏఐఎస్ఎఫ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్లకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు.

# నిరుద్యోగుల జీవితాలతో వైసిపి ప్రభుత్వం చెలగాటం

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : 6100 డీఎస్సీ నోటిఫికేషన్ మాకొద్దు అంటూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నోటిఫికేషన్ను, జీవో నెంబర్ 117 ప్రజలను టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం డీఎస్సీ ఉపాధ్యాయ



పోస్టులు భర్తీ అంటూ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈబి బినోటిఫికేషన్ వల్ల నిరుద్యోగులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. జీవో నెంబర్ 117 ను తీసుకురావడం వల్ల నిరుద్యోగులకు డీఎస్సీ ఉపాధ్యాయ ఉద్యోగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఈ రాష్ట్రంలో ఖాళీలుగా ఉంటే కేవలం 6100 ఖాళీలతో నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా దారుణమన్నారు. అప్రెంటిస్ విధానాన్ని తీసుకురావడం వయోపరిమితి కూడా తగ్గించడం ముఖ్యంగా నేడు డీఎస్సీ నిరుద్యోగి పోస్ట్ కు అప్లై చేయాలి అంటే దాదాపు 1000 రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది ఇన్నీ అడ్డంకులు షరతులు పెట్టి నోటిఫికేషన్ విడుదల చేయడం నిరుద్యోగుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నిస్తున్నామాన్నారు. ఈ నోటిఫికేషన్ రద్దుచేసి మెగా డీఎస్సీ ద్వారా 28 వేల ఉపాధ్యాయ ఖాళీలనుభర్తీ చేయాలని లేకపోతే నిరుద్యోగుల చేతులలో కచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు లక్ష్మి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు కప్పల నరేష్, జిల్లా కార్యదర్శి సాదిక్ రవి ,నిఖిల్ భరత్ ,నరేష్ ,రాము ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టి నిరుద్యోగ యువతకు డీఎస్సీ, ఇతర నోటిఫికేషన్ ల నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పా టు చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడి మధుసూదన్ రావుకు ఎస్ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న గురువారం వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు నిరుద్యోగ, యువతీ,యువకులు లకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ నిర్వహించాలని లేదా డీఎస్సీ నోటిఫికేషన్ ఇతర నోటిఫికేషన్లు విడుదల అవుతున్న సందర్భంగా ప్రవేట్ కోచింగ్ సెంటర్ లో నైనా ఉచితంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులు వేలుకువేలు ఫీజు కట్టలేక అనంతపురంలో అద్దె కట్టలేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున వెంటనే స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచిత కోచింగ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మినుగ రామాంజనేయులు, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణం లోని బండా మసీద్ సర్కిల్ ప్రక్కన భవన నిర్మాణ కార్మికుల కోసం ఉచిత మెడికల్ క్యాంపు గురువారం నిర్వహించడం జరిగినది. ఈ మెడికల్ క్యాంపు తాడిపత్రి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకట్ ఆధ్వర్యంలో లార్డ్ హాస్పిటల్ డాక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత మెడికల్ క్యాంపుకు విచ్చేసినటువంటి భవన నిర్మాణ కార్మికులకు %ఎచీూ% ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్నా ( గయాజ్ భాషా ) ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం కల్పించడం జరిగినది. ఉచిత మెడికల్ క్యాంపు నందు 85 మంది కార్మికులకు బిపి మరియు షుగర్ టెస్టులు చేయగా 30 మందికి పైగా గుండె పరీక్షలు %జజ+% నిర్వహించడం జరిగినది. ఈ మెడికల్ క్యాంపు రెండు రోజులు నిర్వహించబడును మెడికల్ క్యాంపు శుక్రవారం ఉదయం 8:30 గంటలకు ప్రారంభమగును అని దయచేసి ఈ అవకాశన్ని ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి బేల్దారి అసోసియేషన్ అధ్యక్షుడు గంగయ్య, ఉపాధ్యక్షుడు నాగరాజు, ట్రెజరర్ రంగనాయకులు మరియు కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నబి రసూల్ తాడిపత్రి టౌన్ కార్పెంటర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కన్న, మరియు వారి కమిటీ సభ్యులు వెల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సాధకువలి, ఉపాధ్యక్షులు జిలాన్ భాషా, సెక్రెటరీ చోటు భాషా, గ్రానైట్ మార్బుల్ ఫ్లోరింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు %వీణ% రఫిక్ ఉపాధ్యక్షులు గౌస్ బేగ్ మరియు వారు కమిటీ సభ్యులు పెయింటర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జమాల్ వలి, డాన్స్ కాజా, శివశంకర్ మరియు టౌన్ అసోసియేషన్ సెక్రెటరీ ఎం.సీ. రాజు ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు , తాడిపత్రి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అధికార పార్టీ ఇబ్బందులకు అధైర్య భయపడవద్దు

**– ఓటు ద్వారా బుద్ధి చెప్పండి – నారా భువనేశ్వరి**



మడకశిర మేజర్ న్యూస్ : అధికార పార్టీ అగడాలకు, అరాచకాలతో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను, నాయకులను, కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు కలిగించినా భయపడకుండా ధైర్యంగా, మనోనిబ్బరంగా ఉండాలని ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. గురువారం గుడిబండ మండలం దీనహట్టి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మన స్థాపానికి గురై మృతి చెందిన ముత్తప్ప కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం కింద పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు నమోదు చేసి 53 రోజులపాటు జైల్లో పెట్టారు . ఆ సమయంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా రోడ్డెక్కి నిరసన తెలుపు మా కుటుంబానికి అండగా నిలిచిన విషయం తాము మరచిపోలేమని పేర్కొన్నారు. జీవితాంతం మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటామని ఆమె ఉద్వేగ భరితంగా పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని రానున్న ఎన్నికల్లో మీ ఓటుతో పాటు మరో 10 మందిని తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థికి ఓట్లు వేయించి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.. నారా భువనేశ్వరి తొలిసారి రాకను పురస్కరించుకోని నియోజక వర్గంలో వుంటున్న ఇరువురు కీలక నేతలు నియోజక సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఇతని తనయుడు డాక్టర్ సునిల్ ల వర్గం పార్టీ శ్రేణులు వేరువేరు గ్రామాల్లో పోటాపోటిగా మహిళలతో హారతులిపిస్తూ తమ అనుయులతో ఈలలు వేయిస్తూ ఆర్భాటంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పార్థసారథి, పరిటాల సునీత,మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలకు జీఓ విడుదల సంతోషకరం

**– రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలను అధికారికంగా గుర్తించి ప్రభుత్వం జీవో ఇవ్వడం ఎంతో సంతోషకరమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బంజారా జాతి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి మహోత్సవాలను జిల్లా పండుగగా గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో, ప్రభుత్వ పెద్దల సహకారంతో ఈనెల 13వ తేదీన జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. గుత్తి మండలం సేవాగడ్ లో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జయంతి ఉత్సవాలు ట్రస్ట్ నిర్వాహకులు, జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో ఎంతో గొప్పగా జరిగాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని, రాష్ట్రంలోని, దేశంలోని 15 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ సేవా గడ్ లో 285 సంవత్సరాల ముందు ఈ ప్రాంతంలో పుట్టారని, సంచరించారని, బంజారా జాతి జాగృతి, ఆత్మగౌరవం, సంఘటితం కోసం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తిరుగుతూ ప్రజల్ని చైతన్యవంతం చేశారని చరిత్ర చెబుతోంది అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి చిన్న కార్యక్రమంగా మొదలైందని, రాబోయే రోజుల్లో రాష్ట్రం నలుమూలల ఈ కార్యక్రమం అధికారికంగా జరగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు గిరిజన జాతి మీద, బంజారా, లంబాడి, సుగాలి సోదరుల మీద మెండుగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. సేవా ఘడ్ లో అభివృద్ధి పనుల కోసం నిధుల అవసరమవుతాయని ట్రస్ట్ సభ్యులు కోరడం జరిగిందని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, జీవో నామ్స్ ప్రకారం నిధులు తీసుకువచ్చేందుకు తాము ప్రయత్నిస్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ జీవో జారీ చేయడం పట్ల గిరిజన సంఘాల నాయకులు, బంజారా జాతి పెద్దలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి గిరిజన బంజారా సంఘం తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బంజారా సంఘం నాయకులు మల్లికార్జున నాయక్, ఎం.శ్రీనివాస్ నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



# మా ఇళ్ళ స్థలాలు మాకు ఇచ్చేంతవరకు పోరాటం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుగుంట పంచాయతీలోని సర్వే నెం.41-1,41-3,41-3 బి లో గతంలో రెవెన్యూ అధికారు లు ఇచ్చిన ఇళ్లస్థలాలను, కొందరు వైసిపి నాయకులు ఆక్రమించుకో వాలని చూస్తున్నా రని, మా స్థలాలు మాకు దక్కేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బీసీఆర్ దాస్ , పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరిం చారు. గురువారం కురుగుంటలో సంబం ధిత స్థలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు 62వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి మా ఇళ్ళ స్థలాల్లో సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రాణాలు పోయినా సరే మా ఇళ్ళ స్థలాలను కాపాడుకుంటామని వారు హెచ్చరించారు.

# ఎస్సీ ,ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలకు ప్రాధాన్యత కల్పించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డి వై ఈ ఓ, డైట్ లెక్చరర్ల పదోన్నతులలో కామన్ సీనియార్టీ ఆధారంగా ఎస్సీ, ఎస్టీ హెచ్ఎంలు, ఎంఈఓలకు పదోన్నతులు కల్పించి ప్రాధాన్యత కల్పించాలని ఆ సంఘం నాయకులు విద్యాశాఖ ఆర్జేడి రాఘవరెడ్డికి గురువారం అనంతపురంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ, సమగ్ర శిక్ష ద్వారా జరిగే ఎస్ ఎస్ సి, ఇతర పరీక్షల డ్యూటీలు, అన్ని విద్యాశాఖ కార్యక్రమంలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మహిళా ప్రధానోపాధ్యాయులు, ఇతర ఆరోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న హెడ్మాస్టర్ లకు సుదూర ప్రాంతంలో కాకుండా అను కుల ప్రాంతాల్లో పరీక్షల డ్యూటీలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తార చంద్రనాయక్ , ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశవ్యాప్తంగా చేపడుతున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతులకు నష్టాన్ని చేకూర్చే విధానాలను అమలు చేస్తూ వారిని రోడ్లపై తెస్తుందని ధ్వజమెత్తారు. రైతులు ప్రశ్నించే ఆందోళన చేస్తే పోలీసులు ద్వారా దాడులు చేయించి అరెస్టు చేసిందని మండిపడ్డారు. రైతులు అప్పులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చెల్లించేలా పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి వారి హక్కులకు భంగం కలిగించిందని విమర్శించారు.